తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460

ఎడిటర్ : గద్దం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

మంగళవారం

16 ఏప్రిల్ 2024

సంపుటి : 01

సంచిక : 318

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




# ఒకే సారి రూ.2 లక్షల రుణ మాఫీ చేసే తీరుతాం

- ఆగస్టు 15 నాటికి రూ.2 లక్షల రుణమాఫీ
- రుణమాఫీ విషయంలో వెనకడుగు వేసేదే లేదు
- త్వరలోనే అర్హులైన వారిని ఇందిరమ్మ ఇల్లు
- కమిటీల ద్వారా లబ్ధిదారులకు అందిస్తాం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక హామీ

తరంగాలు-హైదరాబాద్,

అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 నాటికి రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీ చేసి తీరుతామని స్పష్టం చేశారు. రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెనకడుగు వేసేదే లేదన్నారు. త్వరలోనే అర్హులైన వారిని ఇందిరమ్మ కమిటీల ద్వారా గుర్తించి.. లబ్ధిదారులకు అన్ని పథకాలు అందిస్తామన్నారు. రాష్ట్రంలోని ముదిరాజ్ లకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కీలక హామీ ఇచ్చారు. ముదిరాజ్ లను బీసీ-డీ నుంచి బీసీ-ఏ లో చేర్చేందుకు పోరాడుతామన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ ప్రజలకు సీఎం రేవంత్ -మిగతా 2 లో



## కేజ్రీవాల్ కు దక్కని ఊరట

-అరెస్ట్‌పై విచారణ 29కి వాయిదా

-సమాధానం ఇవ్వాలంటూ ఇడికి నోటీసులు

తరంగాలు-న్యూఢిల్లీ,

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న ముఖ్యమంత్రి కేజీవ్రాల్‌కు సుప్రీంకోర్టులోనూ నిరాశే ఎదురైంది. కేజీవ్రాల్‌కు అత్యున్నత న్యాయస్థానంలోనూ ఊరట లభించలేదు. ఈడీ అరెస్ట్‌ను సవాల్ చేస్తూ కేజీవ్రాల్ పిటిషన్ వేశారు. ఈ అరెస్ట్ ఛాలెంజ్ పిటిషన్‌ను ఏప్రిల్ 29న విచారిస్తానని జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం స్పష్టం -మిగతా 2 లో



## కవితకు రిమాండ్ పొడిగింపు

- 23 వరకు జ్యుడిషయల్ రిమాండ్ విధింపు
- విచారణకు సహకరించడం లేదన్న సిబిఐ
- బయట బిజెపి చెప్పిందే..సిబిఐ అడిగిందన్న కవిత

తరంగాలు-న్యూఢిల్లీ,

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవితకు మరో షాక్ తగిలింది. ఈ నెల 23 వరకు కవితకు రౌస్ అవెన్యూ జ్యుడీషియల్ కస్టడీ విధించింది. కోర్టులిక్కర్ స్కామ్ కేసులో కవితను మూడు రోజులు సీబీఐ కస్టడీకి అప్పగించారు. ఈ మూడు రోజుల కస్టడీ నేటితో ముగియడంతో.. ఆమెను రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచారు. ఈ సందర్భంగా సీబీఐ తరఫు న్యాయవాదులు, కవిత తరఫున న్యాయవాదుల మధ్య వాదోపవాదనలు జరిగాయి. 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి ఇవ్వాలని సీబీఐ కోరింది. సాక్ష్యాలను కవిత -మిగతా 2 లో

## ఈడీ ఎవరని టార్గెట్ చేయడం లేదు



- ఈడీ అరెస్ట్ చేసింది కేవలం 3 శాతం రాజకీయ నాయకులనే
- ఎలక్టోరల్ బాండ్స్ తో పార్టీల లావాదేవీలపై నిఘా సులభతరం
- ప్రదని మోదీ పలు కీలక వ్యాఖ్యలు



తరంగాలు-న్యూఢిల్లీ,

సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని మోదీ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఎలక్టోరల్ బాండ్స్, ఈడీ, సీబీఐ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలపై వస్తున్న విమర్శలను మోదీ తిప్పికొట్టారు. రాజకీయ పార్టీలకు వచ్చే డబ్బు ఎంతో తెలుసుకోవడానికి ఎలక్టోరల్ బాండ్స్ ఎంతగానే ఉపయోగపడ్డాయన్నారు. ఎలక్టోరల్ బాండ్స్ ను తీసుకురావడంతో ఏ పార్టీకి ఎంతెంత డబ్బు అందిందో తెలుసుకోవడం సులభంగా మారిందని ప్రధాని మోదీ అన్నారు. ఈడీ, సీబీఐ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను కేంద్ర తన చెప్పుచేతల్లో ఉంచుకొని బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నవారిపై వాటిని -మిగతా 2 లో



## ఆరు గ్యారెంటీల పై సమాధానం ఇవ్వండి

-రైతులకు ఇచ్చిన హామీల సంగతి ఏమయ్యింది


-బిజెపి రైతు దీక్షలో కిషన్ రెడ్డి ప్రశ్నలు

తరంగాలు-హైదరాబాద్,

భారాస హయాంలో రైతులకు అన్నివిధాలుగా అన్యాయం జరిగిందని కేంద్ర మంత్రి, తెలంగాణ భాజపా అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలను నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. హైదరాబాద్ బిజెపి కార్యాలయంలో -మిగతా 2 లో

## అబద్ధాలు చెప్పి అధికారంలోకి కాంగ్రెస్

- పదేళ్లలో ప్రజలను పట్టించుకోని బిజెపి
- ప్రజల కోసం బీఆర్ఎస్ పార్టీ పని చేస్తుంది
- కోస్గి సభలో హరీస్ రావు విమర్శలు



తరంగాలు-నారాయణపేట

మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 6 గ్యారంటీలు ఇస్తామని ప్రజలకు అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సోమవారం నాడు జిల్లాలోని కోస్గిలో పర్యటించారు. ఈ సందర్భంగా నేతలకు లోక్‌సభ ఎన్నికలపై దిశానిర్దేశం చేశారు. -మిగతా 2 లో

## బిఆర్ఎస్ పోస్టు కార్డుల ఉద్యమం

### రైతులకిచ్చిన హామీలపై సిఎంకు లేఖలు




తరంగాలు-సిద్దిపేట

కాంగ్రెస్ పార్టీ 100 రోజుల వైఫల్యాలపై రైతులు పోస్టు కార్డు ఉద్యమం ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సిద్దిపేట రైతులు లేఖలు రాశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజాస్వామ్య పంథాలో -మిగతా 2 లో

## కాంగ్రెస్ కాతాలో కామారెడ్డి మున్సిపాలిటీ

### ఛైర్‌పర్సన్‌గా గడ్డం ఇందుప్రియ ఎన్నిక



తరంగాలు-కామారెడ్డి,

తెలంగాణలో బీఆర్ఎస్‌కు వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఓ వైపు సీనియర్లు పార్టీని వీడుతుంటే.. మరోవైపు స్థానిక సంస్థల్లో ఆ పార్టీ మరింత బలహీనపడుతుంది. తాజాగా కామారెడ్డి బీఆర్ఎస్ మున్సిపల్ ఛైర్‌పర్సన్ నిట్టు -మిగతా 2 లో

## ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీ చేసి తీరుతాం

(మొదటి తరువాయి)

రెడ్డి పలు కీలక హామీలను ఇచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ కు 15 ఎంపీ స్థానాలు గెలిపిస్తే ముదిరాజ్ వ్యక్తికి మంత్రిగా చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి మాటిచ్చారు. కాంగ్రెస్ పార్టీ దొరలకు, పెత్తందారులకు మాత్రమే టికెట్ ఇవ్వదని.. అన్ని వర్గాల వారికి టికెట్ ఇచ్చి గెలిపించిందని గుర్తు చేశారు. రాష్ట్ర జనాభాలో ముదిరాజ్ లు 10 శాతం మంది ఉంటే.. కేసీఆర్ కేవలం ఒక్కరికి మాత్రమే సీటు ఇచ్చారని అన్నారు. ప్రజల కోసం కేసీఆర్ పట్టించుకోలేదు కనుకనే.. వంద అడుగుల గోతిలో బీఆర్ఎస్ ను పాతిపెట్టారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణ పేట జిల్లాలో కాంగ్రెస్ నిర్విహించన జనజాతర సభలో ముఖ్యమంత్రి ప్రజలకు ఈ హామీలు ఇచ్చారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం మహబూబ్ నగర్ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తోందని సీఎం తెలిపారు. పక్కనుంచే కృష్ణా నది పారుతున్నా సరే బీఆర్ఎస్ పట్టించుకోకపోవడంతో.. చుక్క నీరు లేకుండా పోయిందన్నారు. అందుకే రూ.4వేల కోట్లతో మక్తల్, నారాయణపేట్ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి%ా% లక్షా 30 వేల ఎరకాలకు నీళ్లిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. నారాయణపేట్, కొడంగల్, పగిరి, వికారాబాద్ ప్రజలు రైల్వే లైన్ కోసం ఎదురు చూస్తున్నారని దాన్ని కూడా త్వరలోనే పూర్తి చేస్తామని సీఎం మాటిచ్చారు. గతంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్ ను కేటాయించిందని.. కానీ బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేసి దాన్ని ఆపించిందని అన్నారు. అయితే కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో వికారాబాద్-కృష్ణా రైల్వే జోన్ తీసుకువస్తామన్నారు.

## కవితకు రిమాండ్ పొడిగింపు

(మొదటి తరువాయి)

ముందు పెట్టి విచారించామని.. విచారణకు ఆమె సహకరించలేదని సీబీఐ ఆరోపించింది. ఇరు పక్షాల వాదనలు విన్న ధర్మాసనం.. కవితను 9 రోజుల జ్యూడీషియల్ కస్టడీకి అప్పగించింది. దీని ప్రకారం.. కవిత ఏప్రిల్ 23వ తేదీ వరకు జ్యూడీషియల్ కస్టడీలో ఉండనున్నారు. కోర్టులోకి వెళ్లే ముందు కవిత జై తెలంగాణ నినాదం చేశారు. వాదనల అనంతరం కోర్టు నుంచి బయటకు వచ్చిన ఆమె.. మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా తీవ్ర ఆరోపణలు చేశారు. ఇది సీబీఐ కస్టడీ కాదని.. బీజేపీ కస్టడీ అని ఆరోపించారు. బయట బీజేపీ వాళ్లు అడగిందే.. లోపల సీబీఐ అడుగుతోందన్నారు. రెండు నెలల నుంచి అడిగిన ప్రశ్నలే మళ్లీ మళ్లీ అడుగుతున్నారని, కొత్తగా ఏమీ లేదన్నారు కవిత. కాగా, కవిత ఏప్రిల్ 23వ తేదీ వరకు తీహార్ జైల్లో ఉండనున్నారు. శరత్ చంద్రారెడ్డి నుంచి తీసుకున్న రూ.14 కోట్ల వ్యవహారంపై కవితను ప్రశ్నించామని.. లేని భూమి ఉన్నట్టుగా చూపి అమ్మకానికి పాల్పడిన విషయంపై ఆమె ఎలాంటి సమాధానం ఇవ్వలేదన్నారు. ఉద్దేశపూర్వకంగా తప్పుదోవ పట్టించేలా కవిత సమాధానాలు చెప్పిందని చెప్పుకొచ్చారు. మాగుంట శ్రీనివాసులు రెడ్డి, గోరంట్ల బుచ్చిబాబు, శరత్ చంద్రారెడ్డి, విజయ్ నాయర్‌తో జరిగిన సమావేశాలపైనా ప్రశ్నించినట్లు తెలిపారు. అడిగిన ప్రశ్నలకు సూటిగా సరైన సమాధానాలు ఇవ్వకుండా తప్పుదోవ పట్టించేలా వ్యవహరిస్తున్నారని వెల్లడించారు. ఆమె విచారణను, సాక్షులను ప్రభావితం చేయగలిగిన పలుకుబడి కలిగిన వ్యక్తి అని అన్నారు. కేసుకు సంబంధించిన ఆధారాలను ధ్వంసం చేయడంతో పాటు, చెరిపేసే అవకాశం ఉందన్నారు. కేసుకు సంబంధించి డిజిటల్ పరికరాలను, డాక్యుమెంట్లను పరిశీలించాల్సి ఉందన్నారు. ఈ పరిస్థితుల్లో ఆమెకు 14 రోజుల పాటు జుడిషియల్ రిమాండ్ విధించాలని కోరుతున్నామని రిమాండ్ అప్లికేషన్‌లో సీబీఐ పేర్కొంది.

## కేజ్రీవాల్ కు దక్కని ఊరట

(మొదటి తరువాయి)

చేసింది. అదే సమయంలో కేజ్రీవాల్ అరెస్ట్‌పై ఈడీకి నోటిసులు జారీ చేసింది సుప్రీం ధర్మాసనం. ఏప్రిల్ 24వ తేదీ లోపు సమాధానం చెప్పాలని ఈడీని ఆదేశించింది సుప్రీంకోర్టు. ఈ మేరకు పిటిషన్ దాఖలు చేయాలంది. ఈడీ అరెస్ట్, ట్రయిల్ కోర్టు కస్టడీని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో కేజ్రీవాల్ పిటిషన్ దాఖలు చేశారు. అంతకుముందు.. కూడా తన అరెస్ట్‌ను వ్యతిరేకిస్తూ రౌస్ అవెన్యూ కోర్టులో, ఢిల్లీ హైకోర్టులో సైతం పిటిషన్ దాఖలు చేశారు. అయితే, ఈ పిటిషన్‌ను రెండు కోర్టులు తిరస్కరించగా.. ఇప్పుడు సుప్రీంకోర్టు సైతం విచారణను తరువాత చేస్తానని చెప్పింది. దీంతో కేజ్రీవాల్ మరికొన్ని రోజులు జైల్లో ఉండక తప్పని పరిస్థితి ఏర్పడింది. ఇదిలాఉంటే.. ఢిల్లీ లిక్కర్ కేసులో సీఎం కేజ్రివాల్‌కు ఏప్రిల్ 23వ తేదీ వరకు జ్యుడీషియల్ రిమాండ్‌ను పొడిగించింది రౌస్ అవెన్యూ కోర్టు. కేజ్రీవాల్ ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్నారు. దీంతో ఆయన్ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు ముందు అధికారులు హాజరుపరిచారు. ల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు సోమవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కి నోటీసులు జారీ చేసింది. అయితే కేజ్రీవాల్‌కు మధ్యంతర ఉపశమనం లభించలేదు. కేజ్రీవాల్ పిటిషన్‌పై తక్షణ విచారణకు జస్టిస్ సంజీవ్ ఖన్నా, దీపాంకర్ దత్తాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం నిరాకరించింది. ఈ పిటిషన్‌పై విచారణను ఏప్రిల్ 29కి వాయిదా వేస్తున్నట్లు తెలిపింది. ఏప్రిల్ 24న నోటీసులపై సమాధానమిస్తామని ఇడి తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, ఎఎస్‌జి ఎస్.వి. రాజులు కోర్టుకు తెలిపారు. లిక్కర్ స్కామ్‌కి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కేజ్రీవాల్ అరెస్టును ఢిల్లీ హైకోర్టు సమర్థించింది. ఇడి అరెస్టు చట్టవ్యతిరేకం కాదని జస్టిస్ స్వర్ణకాంత పేర్కొన్నారు. దీంతో తన అరెస్టును సవాలు చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. లిక్కర్ పాలసీ కేసులో మార్చి 21న ఇడి అధికారులు కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఆయనకు 15 రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధించడంతో ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్నారు. ఆ కస్టడీ కూడా నేటితో ముగియనుండటంతో కేజ్రీవాల్‌ను నేడు కోర్టులో హాజరుపర్చనున్నారు.

## బిఆర్ఎస్ పోస్టు కార్డుల ఉద్యమం

(మొదటి తరువాయి)

సిద్ధిపేట రైతులు నిరసన తెలుపుతున్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతు హామీలు అమలు చేయాలి. లేని పక్షం లో ఎంపీ ఎన్నికల్లో ఓటు ద్వారా గుణపాఠం చెప్తాం అని రైతులు హెచ్చరించారు. ల్గ÷తుల పోస్టు కార్డు ఉద్యమానికి బీఆర్ఎస్ నాయకులు మద్దతు పలికారు. సిద్దిపేట నియోజకవర్గంలోని సిద్దిపేట పత్తి మార్కెట్ యార్డ్‌లో, సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్‌లో, చిన్న కోడూర్ మండలం మార్కెట్ యార్డ్‌లో రైతులు స్వచ్ఛందంగా సీఎం రేవంత్ రెడ్డికి పోస్ట్ కార్డు ద్వారా ఉత్తరాలు రాశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి రైతు హామీలు అమలు చేయకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పోస్ట్ కార్డు ద్వారా తమ ఆవేదనను సీఎం రేవంత్‌కు తెలిపారు. తప్పుడు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని మొదటి నుంచి ఆరోపిస్తున్న బీఆర్ఎస్... అమలు చేయడం లేదని ప్రజల్లోకి వెళ్తోంది. అన్ని వర్గాల ప్రజలను నిలువునా మోసం చేసిందని ఆరోపిస్తోంది. వేదిక ఏదైనా బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలు మాత్రం హామీలపైనే ఉంటున్నాయి. వంద రోజుల్లోనే కీలకమైన హామీలన్నింటినీ నెరవేరుస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా కొన్నింటిని కూడా అమలు చేయలేక పోయిందని బీఆర్ఎస్ విమర్శిస్తోంది. ఇదే అజెండాతో ఎన్నికల్లోకి వెళ్లాలని చూస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, పంటలకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది.

# ఈడీ ఎవరని టార్గెట్ చేయడం లేదు

(మొదటి తరువాయి)

సంధిస్తోందని విమర్శలు వస్తున్నందున మోదీ వాటిపై కూడా స్పందించారు. గత కొన్ని నెలలుగా బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడిన వారి ఇంటికి తెల్లవారేసరికి.. ఈడీ, సీబీఐలు వెళ్లి భయపెడుతున్నాయని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. దీనిపై స్పందించిన మోదీ.. ఈడీ ఎవరని టార్గెట్ చేయడం లేదని, దాని పని అది చేసుకుంటూ పోతోందన్నారు. ఇప్పటికి వరకు ఈడీ అరెస్ట్ చేసిన వారిలో కేవలం.. 3 శాతం మంది మాత్రమే రాజకీయ నాయకులు ఉన్నారని మోదీ అన్నారు. మిగిలిన 97 శాతం మంది వ్యాపారవేత్తలు, అధికారులేనని మోదీ ప్రతిపక్షాలకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. గతంలో పనిచేసిన మాదిరిగానే ప్రస్తుతం ఈడీ పనిచేస్తోందన్నారు. ఈడీ పలువురుపై కేసులు పెట్టడమే కాదని.. లక్షల కోట్లను సీజ్ చేస్తోందని గుర్తు చేశారు. అక్రమ సంపాదనను మాత్రమే ఈడీ వెలికితీస్తోందని.. సామాన్య ప్రజలను ఎవ్వరినీ ఇబ్బందులకు గురిచేయలేదన్నారు. ఎన్నికల నేపథ్యంలో మోదీ.. ప్రతిపక్షాలు అస్త్రంగా చేసుకున్న వాటిపై కౌంటర్ ఇవ్వడం హాట్ టాపిక్ గా మారింది.

### ఎలక్టోరల్ బాండ్స్ పై ప్రతిపక్షాలు అసత్య ప్రచారం

-నల్లధనం కట్టడికే ఈ పథకం తీసుకున వచ్చాం
-దేశ అభివృద్ధిపై నాకు ప్రత్యేక విజన్ ఉంది
-ఇడి, సిబిఐ కేసుల్లో ఎలాంటి వివక్షా లేదు
-వన్ నేషన్ వన్ ఎలక్షన్ కు కట్టుబడి ఉన్నాం
-వార్తాసంస్థకు ఇంటర్వ్యూలో మోదీ స్పష్టీకరణ

లోక్‌సభ ఎన్నికలకు ముందు రాజకీయంగా ప్రకంపనలు సృష్టించిన 'ఎలక్టోరల్ బాండ్స్ స్కీమ్' పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఓ వార్తాసంస్థకు ఇచ్చిన ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో సూటిగా సమాధానమిచ్చారు. ఎలక్టోరల్ బాండ్స్ స్కీమ్‌పై ప్రతిపక్షాలు అసత్యాలు ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. ఎన్నికల్లో నల్లధనాన్ని అరికట్టేందుకు ఈ పథకాన్ని తాము తీసుకు వచ్చామని, నిజాయితీగా అంగీకరించినప్పుడు వాళ్లు పశ్చాత్తాప పడతారని అన్నారు. ఎలక్టోరల్ బాండ్ల పథకం రాజ్యాంగ



విరుద్ధమని పేర్కొంటూ ఈ పథకాన్ని గత ఫిబ్రవరిలో సుప్రీంకోర్టు కొట్టివేసింది. నిర్ణయాలు తీసుకోవడంలో లోటుపాట్లు ఉండవని నేను ఎప్పుడూ చెప్పలేదు. లోటుపాట్లు ఉంటే వాటిపై చర్చించి మెరుగుపరుచుకుంటాం. ఈ విషయంలోనూ మెరుగుపరచుకునేందుకు ఎంతో అవకాశం ఉంది. ఈరోజు దేశాన్ని నల్లధనం వైపు మనం నెట్టేశాం. ఇది పశ్చాత్తాపపడాల్సిన విషయం. నిజాయితీ వాళ్లు ఆలోచించినప్పుడు ప్రతి ఒక్కరూ పశ్చాత్తాప పడతారు‘ అని మోదీ ఈ ఇంటర్వ్యూలో తన అభిప్రాయాన్ని స్పష్టంచేశారు. ఎలక్టోరల్ బాండ్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన సంచలన తీర్పును విపక్ష పార్టీలు, పౌర సమాజం కార్యకర్తలు స్వాగతించారు. ఈ పథకం కింద అత్యధికంగా నిధులు అందుకున్న పార్టీలో బీజేపీ మొదటి స్థానంలో ఉందని విశ్లేషణలు వెలువడ్డాయి. ఈ స్కీమ్ ద్వారా బీజేపీ అవినీతికి పాల్పడి అత్యధిక విరాళాలు అందుకుందని విపక్ష 'ఇండియా' కూటమి ఆరోపించగా, కేంద్రం పారదర్శకంగానే స్కీమ్ ప్రవేశపెట్టిందని, తమ కంటే విపక్ష కూటమికి వచ్చిన విరాళాలే ఎక్కువని బీజేపీ స్పష్టం చేసింది. లోక్‌సభ ఎన్నికలవేళ అనేక కీలకాంశాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 'తన ఇంటర్వ్యూలో సమాధానాలు ఇచ్చారు. ఈడీ దాడులు, ఎలక్టోరల్ బాండ్లు, ఒకే దేశం ఒకే ఎన్నికలు, కాంగ్రెస్ మేనిఫెస్టో, సనాతన ధర్మంపై వ్యతిరేక వ్యాఖ్యలు సహా పలు ప్రశ్నలకు మోదీ సూటిగా సమాధానం చెప్పారు. .అభివృద్ధిపై నాకు చాలా పెద్ద ప్లాన్స్ ఉన్నాయి. నా నిర్ణయాలు ఎవరినో భయపట్టేందుకో, తగ్గించేందుకో కాదు. దేశ సర్వతోముఖాభివృద్ధికి సంబంధించినవి. మూడో టర్మ్‌లో దేశ అభివృద్ధిని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లడం నా లక్ష్యం. అన్నారు. విజన్ 2047 అనేది కేవలం మోదీ విజన్ కాదు. దీని యాజమాన్య హక్కులు ఈ దేశానివే. ఇందుకోసం ఒక్క క్షణం కూడా నేను వృథా చేయదలచుకోలేదు. ఈడీ కేసులపై..బీజేపీ ప్రభుత్వం జైళ్లకు పంపుతోందంటూ విపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో పసలేదు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రిజిస్టర్ చేసిన కేసుల్లో రాజకీయాలతో సంబంధం లేని వ్యక్తులు, సంస్థలే గరిష్టంగా ఉన్నాయి. విపక్ష నేతలు ఎందరు జైలులో ఉన్నారు? ఎవరూ నాతో చెప్పలేదు కూడా. ఇదే విపక్ష నేత అక్కడ్నించే తమ ప్రభుత్వాన్ని నడపుతున్నారు. పాపభయం అనేది ఒకటుంది. నిజాయితీ పరులైతే భయం ఎందుకు? వాళ్లు మా హోం మంత్రిని నేను సీఎంగా ఉన్నప్పుడు జైలులో పెట్టారు. ఈడీ కేసుల్లో కేవలం 3 శాతం మందే రాజకీయ నాయకులు ఉన్నారు. తక్కిన 97 శాత కేసులకు రాజకీయాలకు సంబంధం లేదు. డ్రగ్స్ మాఫియా, అవినీతితో ప్రమేయం ఉన్న అధికారులు, బినామీ ఆస్తులు పోగుచేస్తున్న అధికారులు ఇందులో ఉన్నారు. వారిని జైలుకు పంపాం. చట్టాలపై..ఏజెన్సీలను ప్రభావితం చేస్తున్నట్టు కొందరు చెబుతున్న వాటిలో ఒక్క చట్టం కూడా మా ప్రభుత్వం తీసుకురాలేదు. ఎన్నికల కమిషన్ సంస్కరణలు మాత్రం మా ప్రభుత్వం తెచ్చింది. ఒక ఫ్యామిలీకి సన్నిహితంగా ఉండే వారినే ఎన్నికల కమిషనర్లుగా చేసి, ఆ తర్వాత రాజ్యసభ సీట్లు, మంత్రి పదవులు ఇచ్చారు. మేము (బీజేపీ) ఆ స్థాయి పనులు చేయలేదన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నికలు దీనికి మేము కట్టుబడి ఉన్నాం. పార్లమెంటులో కూడా దీనిపై మాట్లాడాం. కమిటీ ఏర్పాటు చేశాం. కమిటీ నివేదిక కూడా ఇచ్చింది. కమిటీకి చాలామంది ప్రజలు తమ సూచనలు, సలహాలు ఇచ్చారు. కమిటీకి చాలా పాజిటివ్‌గా, సరికొత్త సూచనలతో స్పందనలు వచ్చాయి. నివేదికను అమలు చేస్తే దేశానికి ఎంతో ప్రయోజనం కలుగుతుంది. ఎలక్టోరల్ బాండ్ల పథకంపై.. ఎలక్టోరల్ బాండ్ల పథకంపై విపక్షాలు అసత్య ప్రచారం చేస్తున్నాయి. ఎన్నికల్లో నల్లధనానికి ముకుతాడు వేసేందుకే ఈ పథకం తెచ్చాం. దర్యాప్తు సంస్థల చర్యలు తీసుకున్న తర్వాత 16 కంపెనీలు డొనేషన్లు ఇస్తే, దాంట్లో 37 శాతం మాత్రమే బీజేపీకి వచ్చాయి.

# ఆరు గ్యారెంటీలపై సమాధానం ఇవ్వండి

(మొదటి తరువాయి)

నిర్వహించిన రైతు దీక్షలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్‌కు ఓటేస్తే మురికిలో వేసినట్టేనని బిజెపి తెలంగాణ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కిషన్ రెడ్డి రైతు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడారు. రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దీక్ష చేపట్టామన్నారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేయడంతో పాటు రైతు భరోసా, రైతు కూలీలకు రూ.12 వేలు, వరికి రూ.500 బోనస్, పంట నష్టపోయిన రైతులకు రూ.25 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌కు ప్రస్తుతం లీడర్ లేదని, వాళ్ల కూటమికి టెంట్ లేదని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ వచ్చినా, సచ్చినా పోయేదేంలేదని ఆయన చురకలంటించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారంటీలతోపాటు మేనిఫెస్టో పేరుతో కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చినట్లు గుర్తు చేసిన ఆయన.. వెన్నుపోటు పొడవడమే ఇందిరమ్మ రాజ్యమా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుకు ఎలాంటి కార్యాచరణ చేస్తారో చెప్పాలి. దళిత బంధు, గిరిజన బంధు పేరుతో కేసీఆర్ వెన్నుపోటు పొడిచారు. గత భారాస సర్కారు అడుగు జాడల్లోనే ప్రస్తుత ప్రభుత్వం నడుస్తోంది. రూ.2 లక్షల రుణ మాఫీ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం దగా చేసింది. బ్యాంకులు అన్నదాతలకు కొత్త రుణాలు ఇచ్చే పరిస్థితి లేదు. దీంతో దళారుల వద్ద అధిక వడ్డీకి డబ్బులు తీసుకుని వ్యవసాయం చేస్తున్నారు. రేవంత్‌రెడ్డికి దిల్లీకి వెళ్లడంలో ఉన్న శ్రద్ధ.. ధాన్యం కొనుగోలులో లేదు. ఎకరానికి రూ.15 వేలు రైతు భరోసా ఎప్పుడు ఇస్తారు? పాత గ్యారంటీలు పక్కన పెట్టి తుక్కుగూడలో కొత్త గ్యారంటీలు ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రాహుల్ గాంధీ మరిచిపోయారా? వరికి రూ.500 బోనస్ ఒక్క రైతుకైనా ఇచ్చారా? కాంగ్రెస్ హయాంలో ఎరువులను బ్లాక్‌లో కొనేవారు. నరేంద్ర మోదీ ప్రధాని అయ్యాక బ్లాక్ మార్కెట్‌కు అడ్డుకట్ట వేశారు. ప్రస్తుతం ప్రతి రైతుకు కావాల్సినంత యూరియా అందుబాటులో ఉంది‘ అని కిషన్‌రెడ్డి అన్నారు.

## కాంగ్రెస్ కాతాలో కామారెడ్డి మున్సిపాలిటీ

(మొదటి తరువాయి)

జాహ్నవిపై పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. దీంతో ఆమె చైర్ పర్సన్ పదవి కోల్పోయారు. కామారెడ్డి కొత్త మున్సిపల్ చైర్ పర్సన్‌గా కాంగ్రెస్ కౌన్సిలర్ గడ్డం ఇందుప్రియ ఎన్నికయ్యారు. మున్సిపల్ చైర్ పర్సన్ జాహ్నవిపై సొంత పార్టీ కౌన్సిలర్లే తిరుగుబాటు చేశారు. అవిశ్వాసానికి పరోక్షంగా 9 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు సహకరించారు. మొత్తం 49 మంది కౌన్సిలర్లకు గానూ, కాంగ్రెస్‌కు 27, టీఆర్ఎస్‌కు 16, బీజేపీకి ఆరుగురు ఉన్నారు. అవిశ్వాస తీర్మానం సమయంలో కోరం సరిపోక పోవడంతో కాంగ్రెస్ కు అనుకూలంగా 9మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు హాజరయ్యారు. బీఆర్ఎస్‌పై అసంతృప్తితో ఉన్న ఈ 9మంది కౌన్సిలర్లు ప్రత్యేక క్యాంపు నుంచి నేరుగా సమావేశానికి హాజరయ్యారు. బలపరీక్షలో జాహ్నవిని ఓడించడానికి ముందుగానే స్కెచ్ వేయగా.. వీరికి బీఆర్ఎస్‌కు చెందిన ముఖ్య నేత అండగా నిలిచినట్లు తెలుస్తోంది. అవిశ్వాసానికి అనుకూలంగా 27 మంది చేతులు ఎత్తడంతో తీర్మానం నెగ్గింది. దీంతో కొత్త ఛైర్మన్‌గా గడ్డం ఇందుప్రియను ఎన్నుకున్నారు. బీజేపీ కౌన్సిలర్లు సమావేశానికి హాజరుకాలేదు. ఇందుప్రియ కామారెడ్డి 8వ వార్డు కౌన్సిలర్‌గా ఉన్నారు. ఆమె అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ ఛైర్‌పర్సన్‌పై అవిశ్వాసం నెగ్గడంతో కాంగ్రెస్ కార్యకర్తలు మున్సిపల్ కార్యాలయం బయట టపాసులు కాల్చి స్వీట్లు పంచుతూ తమ ఆనందాన్ని పంచుకున్నారు.

## అబద్ధాలు చెప్పి అధికారంలోకి కాంగ్రెస్

(మొదటి తరువాయి)

ఈ సమావేశంలో ఎన్నికలకు సంబంధించి పలు కీలక అంశాలపై చర్చించారు. ఎన్నికల్లో గెలిచిన, ఓడిన ప్రజల కోసం బీఆర్ఎస్ పార్టీ పని చేస్తుందని తెలిపారు. 10 ఏళ్లు బీజేపీ అధికారంలో ఉందని.. ప్రజలకు ఏం చేసిందని ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల్లో ఓట్లు అడుగుతుందని ప్రశ్నించారు. తెలంగాణకు మోదీ ప్రభుత్వం ఒక్క మెడికల్ కాలేజ్ , నర్సింగ్ కాలేజ్, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. వరికి రూ. 500 బోనస్ ఏమైందన్నారు. రైతు భరోసా కింద రూ.15 వేలు ఎక్కడని నిలదీశారు. గత కేసీఆర్ ప్రభుత్వం ప్రకటించిన పథకాలన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం బంద్ చేసిందని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో అయిన పథకాలు వస్తున్నాయి అనుకున్నా కానీ ఇక్కడ కూడా రావట్లేదని అన్నారు. అందర్నీ మోసం చేసిన కాంగ్రెస్‌ని పార్లమెంట్ ఎన్నికల్లో తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. కొడంగల్‌లో ఫార్మా సిటీ కోసం హకీమ్‌పేట, పోలేపల్లి, రైతులకు చెందిన భూములను బలవంతంగా గుంజుకుంటున్నారని రైతులు తనకు లేఖ ఇచ్చారని తెలిపారు. రైతులు ఎవ్వరు కూడా బాధపడవద్దని... ఆ బాధిత రైతుల పక్షాన అవసరం అయితే అసెంబ్లీలో కొట్లాడుతానని ధైర్యం కల్పించారు. మహబూబ్ నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డిని ఎంపీగా గెలిపించాలని హరీశ్‌రావు కోరారు.

# బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ లోకి చేరికలు

తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట: ఐనవోలు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పల్లకొండ రమేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మండల పార్టీ,గ్రామపార్టీ అధ్యక్షుల ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీకి చెందిన పల్లకొండ కొమురయ్య, మాజీ టెంపుల్ డైరెక్టర్ రాయపురం రవికుమార్, పల్లకొండ చిన్న



కొమురయ్య,రాయపురం సమ్మయ్య, ఉప్పునూతుల రాజులతో పాటు పార్టీలో చేరిన ముఖ్యనాయకులకు వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రతీ ఒక్క కార్యకర్తలను కాపాడుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు.అనంతరం పార్టీ లో చేరికైనా వారు మాట్లాడుతూ...లోక్ సభ ఎన్నికల్లో భాగంగా మా వంతు కృషి చేస్తామని, కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తామని తెలిపారు.

ఎడిటర్ : రత్నం నాగరాజు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...

# దొంగలే.. దొంగ దొంగ అని అరిచినట్టుగా

# మీ కాంగ్రెస్ నాయకుల మాటలు

**-కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకునే నాయకులారా మడిపల్లి గ్రామంలో బహిరంగ చర్చకు రండి**

**-వేల్పుల రమేష్ టిఆర్ఎస్ నాయకులు, నేర్పుల అంజలి ఐలయ్య మాజీ సర్పంచ్ మడిపల్లి**



**తరంగాలు న్యూస్ తొర్రూర్....**
గత పదవ తారీఖున మైనారిటీ ముస్లిం టిఆర్ఎస్ కార్యకర్తపై జరిగిన దాడిలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్న మాటలు నిజా నిజాలు తెలుసుకొని మాట్లాడాలి ఒక గౌరవమైన వ్యక్తిపై నిందలు వేసేటప్పుడు ఆలోచించుకొని మాట్లాడాలని మరియు దొంగలే దొంగలు దొంగలు అన్నట్టుగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం మడిపల్లి గ్రామంలో పదో తారీఖున జరిగిన బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు మహమ్మద్ అక్బర్, దస్తగిరులపై దాడి విషయంలో ఈరోజు తొర్రూర్ లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి మడిపల్లి గ్రామం టిఆర్ఎస్ నాయకులు వేల్పుల రమేష్ మాజీ సర్పంచ్ అంజలి ఐలయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు మాట్లాడే తీరు ఆలోచించుకొని నిజా నిజాలు తెలుసుకొని ఒక వ్యక్తిపై ఆరోపణ చేసే విధంగా మాట్లాడాలని నిజా నిజాలు నిరూపించడానికి గ్రామంలో బహిరంగ చర్చకు వచ్చి నిరూపించాలని హెచ్చరించారు గత మా బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు పనిచేసిన ఏ ఒక్క అపోజిషన్ పార్టీ కార్యకర్తలపై గాని నాయకులపై గాని ఎలాంటి బెదిరింపులకు పాల్పడలేదని ఎలాంటి కేసులు పెట్టలేదని తెలిపారు నాలుగు నెలలు కాలేదు గవర్నమెంట్ వచ్చి మీరు మీ నాయకుల అండ చూసుకొని ఊరిలో ఇష్టమొచ్చినట్టు చెలామణి చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు కాంగ్రెస్ నాయకులే ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి వెన్నం సోమిరెడ్డి, వల్లంల వెంకటేశ్వర్లు ఎలా అబద్ధం చెప్పాలో కూడా తెలియని స్థితిలో తడబడి మాటలతో ప్రెస్ మీట్ లో తానే కర్రతో కొట్టానని చెప్పకనే చెప్పడం జరిగిందని దాన్ని చూస్తే అర్థమవుతుంది మీ అబద్ధపు బూటకపు మాటలు అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నలుగురి రామలింగం, టిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు మహంకాళి సంపత్, గ్రామ పార్టీ అధ్యక్షుడు తిరునగిరి విద్యాసాగర్, సీనియర్ నాయకులు మోతె అశోక్ రెడ్డి, రావుల అనీల్ రెడ్డి, గడీల పుల్లయ్య, చెడిపాక శ్రీనివాస్, వేల్పుల బిక్షం, బండ పుల్లయ్య, వేర్పుల వెంకన్న, మహంకాళి బాబు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మే 3 నుంచి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ప్రారంభం



**తరంగాలు /హైదరాబాద్**
తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తుం డడంతో ఎలక్షన్ కమిషన్ అధికారులు ఏర్పాట్లపై దృష్టిసారించారు. ఈ మేరకు సన్నాహాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా మే 3 నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభించాలని యోచిస్తున్నారు. సాధారణ పోలింగ్‌కు నాలుగు రోజుల ముందు గానే ఈ పక్రియను పూర్తి చేయాల్సి ఉండడంతో 8వ తేదీలోగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను పూర్తి చేయాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. దీంతో ఈ దిశగా అధికా రులు అడుగులు వేస్తు న్నారు. పోస్టల్ బ్యాలెట్ పత్రాల ముద్రణను నెల 30న మొదలు పెట్టి రెండో తేదీలోగా పూర్తి చేయాలని నిర్ణయించారు. ఎన్నికల సంఘం నిర్ణయించినట్టుగా పోస్టల్ బ్యాలెట్ పత్రాలను ఆయా జిల్లాల్లోనే ముద్రించనున్నాయి. కాగా ఈవీఎం యంత్రాలపై ఉంచే బ్యాలెట్ పత్రాలను హైదరాబాద్‌లోనే ముద్రించా లని అధికారులు నిర్ణయిం చారు. 85 ఏళ్లు దాటిన వయోవృద్ధులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించు కునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అవకాశం కల్పిం చిన విషయం తెలిసిందే. వృద్ధులతో పాటు ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది, కేంద్ర సర్వీసుల్లో ఉన్న ఉద్యోగులు, దివ్యాంగులు కూడా పోస్టల్ బ్యాలెట్‌ను ఉపయోగించుకునేందుకు అవకాశం ఉంటుంది. ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ అవకాశం ఎంచుకున్న దివ్యాంగులు, వయోవృ ద్ధులు మాత్రమే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఇంటి నుంచి ఓటు హక్కు వినియోగించుకోవచ్చు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులకు రెండో దఫా శిక్షణ సందర్భంగా ఏర్పాటు చేసే ఫెసిలిటీ కేంద్రంలో ఓటు వేసేందుకు అధికా రులు ఏర్పాట్లు చేయను న్నారు.


# ఏప్రిల్ 18 నుండి నామినేషన్ల స్వీకరణ

**-జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి వి పి గౌతమ్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**
ఈ నెల 18 గురువారం నుండి నామినేషన్లను స్వీకరించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారి సమావేశం ఏర్పాటుచేసి, నామినేషన్ల ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 18 నుండి 25 వరకు నామినేషన్ల స్వీకరణ ఉన్నట్లు, ఈ నెల 21 న ఆదివారం మినహాయించి, మిగతా 7 రోజులు ఉదయం 11.00 గంటల నుండి మ. 3.00 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు తెలిపారు. నామినేషన్ వేయడానికి వచ్చు అభ్యర్థికి సంబంధించి 3 వాహనాలు మాత్రమే అనుమతించబడునని, మిగతా వాహనాలు 100 మీటర్ల దూరంలో ఉండాలని ఆయన అన్నారు. నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో నామినేషన్లు స్వీకరించనున్నట్లు రిటర్నింగ్ అధికారి చాంబర్ లో ఒకేసారి ఐదుగురికి మాత్రమే అనుమతి ఉందని ఆయన తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థులకు ఒక ప్రపోజర్, గుర్తింపు పొందని పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులకు 10 మంది ప్రపోజర్లు ఉండాలన్నారు. పోటీచేయు అభ్యర్థులు దేశంలో ఎక్కడైనా ఓటు హక్కు కలిగి ఉండవచ్చని, ప్రపోజర్లు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో ఓటుహక్కు కలిగి ఉండాలని ఆయన అన్నారు. బ్యాలెట్ పేపర్ లో ముద్రణకు చిహ్నాలు ఎన్నికల సంఘం నుండి వస్తాయని, ఫోటోల విషయంలో అభ్యర్థులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ నెల 26న అదే ఛాంబర్ లో స్క్రూటిని ప్రక్రియ చేపట్టబడుతుందని ఆయన తెలిపారు. ఈ నెల 29 వరకు ఉపసంహరణ కు గడువు వున్నట్లు ఆయన అన్నారు. అభ్యర్థులకు కలెక్టరేట్ లో సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేసి, లేటెస్ట్ నామినేషన్ పత్రం ప్రింట్, అఫిడవిట్ పత్రాలను అందుబాటులో ఉంచినట్లు, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. నామినేషన్ ఫారం-2ఏ లో, అఫిడవిట్ ఫారం-26లో సమర్పించాలన్నారు. అఫిడవిట్ లో అన్ని కాలమ్ లు పూర్తి చేయాలన్నారు. అభ్యర్థులు ఎన్నికల ఖర్చు విషయమై తాజా బ్యాంక్ ఖాతాలు తెరవాలని, ఎన్నికల సంబంధ లావాదేవీలన్ని ఈ ఖాతా ద్వారానే జరపాలని ఆయన అన్నారు. అభ్యర్థి కి రూ. 25 వేలు సెక్యూరిటీ డిపాజిట్, ఎస్సి, ఎస్టీ అభ్యర్థులు అయితే, రూ. 12 వేల 5 వందలు సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. అన్ని రకాల అనుమతుల కొరకు సువిధ సింగిల్ విండో ద్వారా దరఖాస్తులు చేయాలని, దరఖాస్తు 48 గంటల ముందస్తుగా చేయాలని ఆయన అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఖచ్చితంగా పాటించాలన్నారు. నామినేషన్ స్వీకరణ చెక్ లిస్ట్ అందజేసి, దాని ప్రకారం సిద్ధం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, జెడ్పి సిఇఓ వినోద్, డిటిఓ సత్యనారాయణ, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, బిఎస్పీ పార్టీ ప్రతినిధి బి. బాలరాజు, బిజెపి పార్టీ ప్రతినిధి జిఎస్ఆర్ఏ. విద్యాసాగర్, సిపిఐ (ఎం) పార్టీ ప్రతినిధి వై. విక్రం, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఎన్. సత్యంబాబు, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి చీకటి రాంబాబు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు కృష్ణ ప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 17న మహబూబాబాద్ కు రానున్న వేం నరేందర్ రెడ్డి..!



**తరంగాలు/ మహబూబాబాద్**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి 17 తారీఖున మహబూబాద్ రానున్నట్లు తెలిపారు. మహబూబాబాద్ పట్టణంలో శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొని అనంతరం కేసముద్రంలో పలు కార్యక్రమాలకు హాజరుఅవుతారు.ద


# పశు సంవర్ధక శాఖ విశ్రాంత ఉద్యోగుల సమావేశం

**-నూతన కార్యవర్గం ఎన్నిక**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
ఏప్రిల్ 14 ఆదివారం భవాని మిస్ సమావేశ మందిరంలో ఖమ్మం ఉభయ జిల్లాల్లో పదవి విరమణ పొందిన పశు సంవర్ధక శాఖ ఉద్యోగుల అసోసియేషన్ సర్వసభ్య సమావేశము, ఆత్మీయ సమ్మేళనం ఖమ్మం జిల్లా అధ్యక్షులు జె.శంకరయ్య అధ్యక్షతన 65 మంది సభ్యులు హాజరై వారి వారి అనుభవాలు తెలియజేశారు. నూతనముగా ఏర్పాటైన పిఆర్సి కమిటీ తమ ప్రతిపాదనలను సమర్పించుటకు నిర్ణయించారు. 2 సంవత్సరాలకు ఒకసారి తీర్థయాత్రలకు వెళ్ళుటకు అలవెన్స్ మంజూరు చేయాలని, పెన్షనర్లకు ప్రత్యేక డైరెక్ట్ రేటును ఏర్పాటు చేయాలని, ఆర్టీసీ బస్సుల్లో 50 శాతం రాయితీ కల్పించాలని కోరారు, 40% ఫిట్మెంట్ ఇవ్వాలని పి ఆర్ సి కమిటీని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘ మాజీ అధ్యక్షులు ఎస్.వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు టి. వెంకటేశ్వర్లు, హాజరై సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు. క్రింద పేరుకోబడిన వారిని నూతన కమిటీ మెంబర్లుగా ఎన్నిక చేయడమైనది. అధ్యక్షులు జే. శంకరయ్య, సహాయ అధ్యక్షులు ఎం.పుల్లయ్య, కార్యదర్శి కె.రంగారావు, కోశాధికారి డి.మంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన -ఎంజెఎఫ్ మండల ఉపాధ్యక్షుడు మెరుగు భరత్



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
భీమవరం గ్రామంలోని జిఎం గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు అమనగల్లు గ్రామానికి చెందిన మెరుగు వెంకటయ్య-వెంకటమ్మ దంపతుల రెండవ కుమారుడు అనిల్ వెడ్స్ రాణి వివాహము ఘనంగా జరిగింది. ఇట్టి వివాహ మహోత్సవానికి వేములపల్లి మండల ఎంజెఎఫ్ ఉపాధ్యక్షుడు మెరుగు భరత్ పాల్గొని నూతన వధూవరులను చిలకా గోరింక లాగా నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ కలిసి ఉండాలని ఎన్ని కష్టాలు ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా ఒకరికొకరు తోడుగా నీడగా నిలవాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ నెంబర్ల మెరుగు వెంకన్న, వల్లంపట్ల, వెంకన్న, యర్కచర్ల నర్సయ్య,కుటుంబ సభ్యులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# కాంగ్రెస్ లో చేరిన ఏపూరి సోమన్న



**తరంగాలు /హైదరాబాద్**
తెలంగాణలోని ప్రముఖ గాయకుడు బిఆర్ఎస్ నేత ఏపూరి సోమన్న కాంగ్రెస్ లో చేరారు. బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ నేత మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. గతంలో వైయస్సార్ టీపి నుంచి బిఆర్ఎస్ లో చేరిన సోమన్న తాజాగా కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# కారాగార విస్తరణ గురించి జిల్లాస్థాయి కమిటీ సమావేశం



**తరంగాలు మహబూబాబాద్**

సోమవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్ గారి అధ్యక్షతన, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్, అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ చెన్నయ్య, సురేశ్ సెక్రటరీ, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కన్వీనర్ గా సీనియర్ మహిళా న్యాయమూర్తి, జైల్ సూపరింటెండెంట్, మహిళా జైల్ సూపరింటెండెంట్ మొదలైనవారు సభ్యులుగా ఉన్న జిల్లా స్థాయి కమిటీ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న కారాగార విస్తరణ గురించి, రాబోయే 50 సంవత్సరాల కాలాన్ని దృష్టిలో ఉంచుకొని జైలు విస్తరణ గురించి కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి గారు మాట్లాడుతూ గౌరవ సుప్రీంకోర్టు వారి ఆదేశానుసారం ఆర్డర్ తేదీ 30-01-2024, పిటిషన్ సివిల్ నెంబర్ 406/2013 మరియు జైలు మాన్యువల్ ప్రకారం రాబోయే 50 సంవత్సరాల కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత మహబూబాబాద్ జైలును విస్తరించడం, కొత్తవాటిని ఏర్పాటు చేయడం, అవసరమైన స్థల సేకరణ మరియు ఇతర వనరుల సేకరణ గురించి తెలుసుకొనుటకు ఇప్పటికే స్థాపించబడిన ఇతర జిల్లా జైళ్లను పరిశీలించి తదుపరి సమావేశం ఏర్పాటు చేసే లోగా నివేదికను అందజేయ వలసిందిగా మహబూబాబాద్ సబ్-జైల్ సూపరింటెండెంట్ మల్లెల శ్రీనివాస్ కు సూచించారు.

# ఓటు వేయడం పై స్వీప్ అవగాహన కార్యక్రమాలు




**తరంగాలు/ మహబూబాబాద్**

సోమవారం జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ గారి ఆదేశాల ప్రకారం మహబూబాబాద్ పట్టణంలో పలు ప్రాంతాలలో ఓటర్ అవగాహన కార్యక్రమాలను, స్వీప్ నోడల్ అధికారి జినుగు. మరియన్న ఆధ్వర్యం లో... మున్సిపాలిటీ కార్యాలయం నందు ఓటు నమోదు, ఓటు హక్కు ప్రాధాన్యత, ఎలాంటి ప్రలోభాలు లొంగకుండా ఓటు వేయడం, ప్రజాహిత ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటును వేయడం. అలాగే నూటికి నూరు శాతం అనగా శత శాతం ఓటింగ్ జరుగుట, ఎన్నికల ప్రక్రియలో భాగస్వామైనా ప్రతి అంశాన్ని ఓటరు కు అవగాహన చేస్తూ ఓటు హక్కుని సద్వినియోగం చేసే దిశగా ప్రజలకు అవగాహన చేయడంలో భాగంగానే మార్కెట్, రైల్వే స్టేషన్ ,బస్ స్టేషన్ తదితర ప్రాంతాల్లో సమాచార పౌర సంబంధాల శాఖ వారి సాంస్కృతిక కళా బృందాలతో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ యాదవ్, తహసీల్దార్ భగవాన్ రెడ్డి, స్వీప్ నోడల్ అధికారి జినుగు మరియన్న, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం రవీందర్ గౌడ్, వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్- 1 పరీక్షలు సజావుగా నిర్వహించాలి

**-అధికారులు అన్ని ఏర్పాట్లు చేపట్టాలి...**
**-ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్...**



**తరంగాలు/ మహబూబాబాద్:**

టి.ఎస్.పి.ఎస్.సి ద్వారా జూన్ లో నిర్వహించే గ్రూప్ 1 పరీక్షలను సజావుగా నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు.సోమవారం ఐ.డి.ఓ.సి లోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో, అదనపు కలెక్టర్ (రెవెన్యు) ఎం.డేవిడ్, సంబంధిత అధికారులతో కలిసి టి.ఎస్.పి.ఎస్.సి గ్రూప్ %-% 1 పరీక్షల నిర్వహణ ఏర్పాట్ల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాఖల వారీగా గ్రూప్.1 పరీక్షలకు ఏర్పాట్లను చేపట్టాలని అన్ని మౌలిక సదుపాయాలను కలిగి ఉన్న ప్రామాణిక పరీక్షా కేంద్రాలను గుర్తించాలని, అధికారులు ప్రతీ సెంటర్ ను క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. పరీక్షా కేంద్రాలకు ఫ్లయింగ్ స్క్వాడ్ తహశీల్దార్ లేదా సమాన క్యాడర్ గా సీనియర్ జిల్లా అధికారులను డిపార్ట్‌మెంటల్ అధికారులుగా నియమించేందుకు రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రతి ప్రాంతీయ కేంద్రానికి స్ట్రాంగ్ రూమ్‌ల నిర్వహణ, పరీక్షా మెటీరియల్ యొక్క రవాణా/పంపిణీ లో పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ ఉత్తర్వుల జారీ , పరీక్ష రోజున 3 కి.మీ.ల రెడియస్ లో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్‌లను మూసివేసేందుకు చర్యలు, పరీక్షలకు హాజరు అయ్యే అభ్యర్థులకు బయోమెట్రిక్ హాజరుతో పరీక్షా హాలులోకి అనుమతించేందుకు హాల్‌లోకి ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లను తీసుకెళ్లకుండా నిరోధించడానికి పోలీసు శాఖ వారు పటిష్ట బందోబస్తు, భద్రతా చర్యలు ఏర్పాటు చేయాలని, ఆర్టీసీ శాఖ వారు పరీక్షా సెంటర్లకు పరీక్షల రోజున తగిన రవాణా ఏర్పాట్లను చేయాలని, ట్రాన్స్ కో అధికారులు పరీక్షా సమయంలో పరీక్షా కేంద్రాలలో నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు చేపట్టాలని, వైద్యాధికారులు అవసరమైన అత్యవసర వైద్య అవసరాలను అందించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చెన్నయ్య, మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీఒ లు అలివేలు, నరసింహారావు, సోషల్ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, ఇంటర్మీడియేట్ అధికారి సత్యనారాయణ, ఆర్టీసి డిపో మేనేజర్ శివప్రసాద్, డి.ఈ.ఓ రామారావు, డి.ఎం.హెచ్.ఓ కళావతి బాయి, మహబూబాబాద్, తొర్రూరు ఎం.ఆర్.ఓ లు, పోస్టల్ అధికారులు, ఎలక్ట్రిసిటీ అధికారులు,పరీక్షల విభాగం సూపరింటెండెంట్ భద్రకాళీ, అనురాద, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేటలో తాండ్ర వినోద్ రావుకు జన నీరాజనం

**-రోడ్డు పొడవునా స్వాగతం**
**-అది-సొంత బిడ్డపై అమ్మ చూపే ప్రేమ**
**-అది-కొడుకుపై నాన్న చూపే అనురాగం**
**-అది-ప్రాణ స్నేహితుడిపై ఖాస్ దోస్త్ చూపే అభిమానం**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

అశ్వరావుపేట : పార్లమెంట్ పరిధిలోని అశ్వరావుపేట నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు కి సోమవారం లభించిన అపూర్వ ఆదరణ లభించింది. తమ తిమ్మంపేట బిడ్డ మోడీ సైనికుడిగా తమ గడ్డపై అడుగుపెట్టిన ప్రతి క్షణాన్ని ప్రజలు అపూర్వంగా మలిచారు. ఎండను సైతం లెక్కచేయకుండా వినోద్ రావు ప్రచార వాహనానికి రెండు వైపులా నిల్చుని స్వాగతం పలికారు. తమ సొంత మనిషి తమ ప్రియతమ నేత మోడీ ప్రతినిధిగా పార్లమెంట్ లో అడుగుపెట్టాలన్న తపన వారిలో స్పష్టంగా కనిపించింది. ఉదయం చంద్రుగొండ లోకి అడుగుపెట్టగానే అసెంబ్లీ ఇంచార్జ్ రవీందర్ రెడ్డి మార్గదర్శకత్వంలో మండల అధ్యక్షుడు భోగి కృష్ణ, ఇతర నాయకులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకొని మంగళహారతులతో స్వాగతం పలికారు. నృత్యాలతో కోలాహలం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రంగా కిరణ్ ఇతర ముఖ్య నేతలు వెంటరాగా వినోద్ రావు ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. అన్నపురెడ్డిపల్లి దమ్మపేట మీదుగా అశ్వరావుపేట పట్టణంలోకి ప్రచార యాత్ర చేరుకునేసరికి సాయంత్రం అయ్యింది. అక్కడి కార్యకర్తలు, ఓటర్లు భారీ ఎత్తున బైకులతో స్వాగతం పలికారు. ముఖ్య వీధుల గుండా ప్రచారం చాలా సందడిగా సాగింది.అడుగడుగునా లభించిన ఆదరణకు పులకించిన వినోద రావు మాట్లాడుతూ-దేశంలో ప్రతి పౌరునికి ప్రభుత్వ పథకాలు అందాలన్నదే బీజేపీ సిద్ధాంతమని చెప్పారు. దశాబ్దాల తరబడి ఏలిన కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు తీరని అన్యాయం జరిగిందని, పేదరికం తిష్ఠ వేసిందని అన్నారు. విద్యుత్ సరఫరా లేక, కట్టెల పొయ్యిల మీద వంటచేసే దుస్థితి నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చేదాకా ఉందని అయన చెప్పారు. అన్ని విధాలుగా దేశాన్ని దౌర్భాగ్యంలోకి నెట్టివేశారని, ఈ పరిస్థితి సవరించడానికి మోడీ అనేక పథకాలు ప్రవేశపెట్టారని చెప్పారు. కట్టెల పొయ్యితో అనారోగ్యం పాలవుతున్న మాతృమూర్తుల దుస్థితిని దృష్టిలో పెట్టుకొని ఉజ్వల గ్యాస్ పథకం కింద ప్రతి ఒక్కరికి ఉచిత గ్యాస్ ఇచ్చిన ఘనత మోడీ దన్నారు. పదేళ్లు పాలించిన బీ ఆర్ ఎస్ ప్రజల బంగారు కలలను నిర్వీర్యం చేసిందని చెప్పారు. ఎక్కడైతే బీజేపీ ప్రభుత్వం లేదో అక్కడ రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర పథకాలను స్టిక్కరింగ్ చేసుకునే తమవిగా ప్రచారం చేయడమో, ఉన్న అద్భుత పథకాలను నీరుగార్చడమో చేశాయని వినోద్ రావు ఆరోపించారు. ఖమ్మం ఎంపీగా అన్ని పార్టీలకు అవకాశాలు ఇచ్చిన ఓటర్లు, ఈ సారి తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. 'నాకు ఓటు వేస్తే మోడీకి వేసినట్లే. మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించి పార్లమెంట్ కు పంపితే నేను మీ కోసం అహర్నిశలు పనిచేస్తాను. దేశ భద్రత కోసం, మన బిడ్డల భవిష్యత్తు కోసం బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వండి," అని కోరారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం కోసం తనకొక మంచి విజన్ ఉందని అయన చెప్పారు. తనను ఆదరించిన ప్రజలకు అయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




## శ్రీ సీతా లక్ష్మణ్ హనుమత్ సమేత
# శ్రీ రామ చంద్ర స్వామి ప్రతీష్ట మహోత్సవం

**-అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న పూజలు**
**-వేలాదిమంది తరలి వచ్చినభక్తులు**

**తరంగాలు/ నరసింహులపేట**

నరసింహుల పేట మండల కేంద్రంలోని శ్రీ యోగా లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఆవరణములో సోమవారం.ఘనంగా శ్రీ సీతాలక్ష్మణ హనుమత్ సమేత శ్రీ కోదండరామ చంద్ర స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు ఆలయ అర్చకులు కుమార చార్యులు శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో భాగంగా సోమవారం ఉదయం ద్వారతోరణ పూజలు, మూర్తికుంభ ఆరాధన, సంక్షేపరామాయణ హోమాలు మూలమంత్ర హోమం, నిత్య పూర్ణాహుతి, తీర్థప్రసాదాలు, సాయంత్రం మూలమంత్ర ప్రాణ ప్రతిష్ట హోమాలు, నిత్య పూర్ణాహుతి, పల, పుష్ప, ధాన్య శయ్యాది వాసాలు, హారతి, తీర్థ ప్రసాదాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం నిత్య హోమాలు ద్వారతోరణం బలి, లతో పాటు శ్రీ సీతా లక్ష్మణ్ హనుమత్ సమేత శ్రీ కోదండ రామచంద్ర స్వామి వారి ప్రతిష్టాపన స్వామివారికి ప్రాణ ప్రతిష్ట అలంకరణ




నేత్రోన్మిలనం దృష్టి కుంభం బలి ప్రథమ ఆరాధన హారతి తీర్థప్రసాదాలు రుత్విక్ సన్మానం ఆశీర్వాచనములు నిర్వహించబడును. కోదండ రామ చంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకలను శ్రీ యోగా లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కమిటీ సభ్యులు సమక్షంల విగ్రహ ప్రాణ ప్రతిష్టలను చేసి మహోత్సవంలను నిర్వహిస్తున్నారు. అనంతరం విగ్రహ



దాతలు. బొల్లం రమేష్ బాబు. చౌడవరపు శ్రీనివాస్. బొల్లం సోమేశ్వరరావు. అలవాల నవీన్. విగ్రహాల దాతలు సుమారు లక్ష రూపాయలు విరాళాలు ఇచ్చినట్లు చెప్పారు భక్తుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కే జగదీశ్వర్. మాజీ దేవస్థానం చైర్మన్ వెంక రెడ్డి. మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కె. దామోదర్ రెడ్డి . వెంకటరెడ్డి. నరసింహారెడ్డి. శ్రీ యోగ లక్ష్మీనరసింహస్వామి కమిటీ సభ్యుల తో పాటు గ్రామ పెద్దలు గ్రామస్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమనగల్లు బీఆర్ఎస్ పార్టీకి షాక్ ఇచ్చిన వైస్ ఎంపీపీ.ఎంపీటీసీ

**-కాంగ్రెస్ పార్టీలో చేరిన అమనగల్లు వైస్ ఎంపీపీ జక్కు.అనంత రెడ్డి.ఎంపీటీసీ నిట్ట మంగమ్మ నారాయణ**



**తరంగాలు-ఆమనగల్లు**

రంగారెడ్డి జిల్లా అమనగల్లు మండల వైస్ ఎంపీపీ జక్కు.అనంత రెడ్డి. ఎంపీటీసీ నిట్ట మంగమ్మ నారాయణ. సోమవారం బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు, కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి నేతృత్వంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు.రవి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారితో పాటు అమనగల్లు మండలం నుంచి 150 మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులకు ఆకర్షతులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వైస్ ఎంపీపీ అనంత రెడ్డి.ఎంపీటీసీ నిట్ట నారాయణ తెలిపారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్లు. రవి ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు,

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463

# వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో
# బిజెపిని భారీ మెజార్టీతో గెలిపించాలి

-పరకాల నియోజకవర్గంలో 50 వేల మెజార్టీతో బిజెపి గెలుస్తుంది.
-బూత్ విజయ సంకల్ప యాత్రలో పాల్గొన్న పరకాల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే కాళీ ప్రసాద్..
-మోడీ పథకాలు ఎన్నికల కోసం పెట్టేది కాదు ప్రజల సంక్షేమం కోసం....
-కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే హక్కు లేదు.
-డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్.




**తరంగాలు /పరకాల:** వరంగల్ పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని పరకాల కంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు పిలుపునిచ్చారు. సోమవారం పరకాల పట్టణంలో బూత్ విజయసంకల్పయాత్రలో పాల్గొని బిజెపికి ఓటు వేయాలని ప్రచారం చేశారు. పరకాల పట్టణ బిజెపి అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో బిజెపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కాళి ప్రసాద్ మాట్లాడుతూ భారతదేశానికి ఒక మూల స్తంభంగా ఉన్న బిజెపి పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకురావాలంటే పరకాల నియోజకవర్గం 239 బూతులలో అధ్యక్షులు, కోఆర్డినేటర్స్, కార్యకర్తలు ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి మోడీ పథకాలను ప్రజలకు వివరించాలని బిజెపి పార్టీ గెలిచిన తర్వాత ప్రజలకు ఎటువంటి సంక్షేమ పథకాలు అందిస్తామో ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా ప్రచారం చేయాలని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు బిజెపికి ఓటు వేసి గెలిపిస్తామని భరోసా ఇస్తున్నారని తెలిపారు. నరేంద్ర మోడీ 140 కోట్ల ప్రజలే నా కుటుంబమని అనే వ్యక్తి అని నికార్సైన దేశభక్తుడని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలు మోసం చేసిందని ఇప్పటివరకు రుణమాఫీ, రైతుబంధు 15000, పెళ్లైన జంటలకు తులం బంగారం, పది లక్షల ఆరోగ్యశ్రీ, ఆసరా పెన్షన్, గృహలక్ష్మి ఎన్నో చెప్పి ఒకటి కూడా అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని, కెసిఆర్ 10 సంవత్సరాలు చేసిన తప్పులను కాంగ్రెస్ ముఖ్యమంత్రి ఒక నాలుగు నెలలోనే చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.పరకాలలో బిజెపి 50,000 మెజార్టీతో గెలుపొందడం ఖాయమని, బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు సేవ చేసిన వ్యక్తి అని ఆయనను బిజెపి పార్టీ నుండి ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించి నరేంద్ర మోడీకి బహుమతిగా ఇవ్వాలని కోరారు. డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలని బిజెపి పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. నరేంద్ర మోడీ దేశ రక్షణతో పాటు ప్రజలందరి బాధ్యత తీసుకొని ఎన్నో బృహత్తర కార్యక్రమాలు చేశాడని అన్నారు. త్రిబుల్ తలక్ , ఆవాస్ యోజన, ఉజ్వల ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమ పథకాలు మహిళలకు, భారత దేశ పౌరులకు అందించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే హక్కే లేదని ఎద్దేవ చేశారు. ప్రజలందరూ ప్రధాని నరేంద్ర మోడీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు. తప్పుడు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ఇప్పటివరకు హామీలు అమలు చేయకుండా ప్రజలను ఇంకా మోసం చేస్తుందని ఇలాంటి మోసం చేసే పార్టీలకు తగిన గుణపాఠం ప్రజలందరూ చెప్పాలని పిలుపునిచ్చారు. పరకాలలో బిజెపి పార్లమెంటు అభ్యర్థిని గెలిపించి నరేంద్ర మోడీకి కానుకగా అందివాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర నాయకులు దేవునూరి మేఘనాథ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు గాజుల నిరంజన్, కుక్కల విజయ్, ఉపాధ్యక్షులు సంగ పురుషోత్తం, కోశాధికారి మంతెన సంతోష్, బూత్ అధ్యక్షులు వెల్దండి హేమంత్, మరాఠీ నర్సింగా రావు, ముత్యాల దేవేందర్, దామ సతీష్, బిరం రాజీ రెడ్డి, సాదు ప్రణయ్, పెండేల రామకృష్ణ, తడక విక్రం, చిదిరిక అశోక్, ఒంటేరు వీరేశ్, బొచ్చు సాంబమూర్తి, బొచ్చు శ్రీనివాస్, బొచ్చు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలి

-సబ్ డివిజన్ ఎడిఈ కోడిరెక్క రవికుమార్, టౌన్ టూ సెక్షన్ ఏఈ ఎస్ వెంకటేశ్వర్లు, లైన్ ఇన్స్పెక్టర్ మారం శ్రీనివాస్



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ కరెంటు వినియోగదారులకు తెలియజేయునది ఏమనగా మంగళవారం రోజున ఉదయం 9.00 గంటల నుండి 10.30 గంటల వరకు మిర్యాలగూడ టౌన్ – 2 పరిధిలోని 33కెవి ఎఫ్సిఐ సబ్ స్టేషన్ నుండి 11కెవి హనుమాన్ పేట ఫీడరు క్రింద క్రొత్త 33 కెవి లింక్ లైన్ పని గురించి ఎల్ సి తీసుకోబడును. దీనివలన, గాయత్రి నగర్ హనుమాన్ పేట నాగార్జున నగర్ మరియు రెడ్డి కాలనీ, ముత్తిరెడ్డి కుంట, అశోక్ నగర్ లోని కొంత ఏరియాకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. కనుక వినియోగదారులు సహకరించగలరని ప్రజలను కోరారు.

## కాంగ్రెస్ పార్టీ పథకాలు చూసి
# ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరిక

-డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న 6 గ్యారంటీల పథకాలు గాని కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టిన ఐదు న్యాయ గ్యారెంటీ లను కూడా పేద బడుగు బలహీన వర్గాలకు పెద్దపెట్టవేస్తున్నందుకు ఆకర్షితులై ఈరోజు గుర్రంపోడు ఎంపిపి మంచికంటి వెంకటేశ్వర్లు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది .డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ గారు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన పట్ల ప్రజలందరూ కూడా చాలా సంతృప్తిగా ఉన్నారని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించడం కోసం మా వంతుగా కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీని అందరం కలిసి మెలిసి పనిచేసి పార్టీని భారీ మెజార్టీ తీసుకొస్తామని తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్,మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు గుర్రంపోడు మండల అధ్యక్షుడు సర్వయ్య సీనియర్ నాయకులు రంగినేని నరసింహారావు,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజేషన్ సెక్రటరీ వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ జగదీశ్వర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జగదీశ్వర్ రెడ్డి, రాధాకృష్ణ పంతులు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గణేష్ నాయక్ కుక్కల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డీ వ్యాపారులపై ఐజీ నజర్

-ప్రజలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవు...
-ఐజీ ఏవీ రంగనాథ్...



**తరంగాలు ప్రతినిధి/వరంగల్** వడ్డీ వ్యాపారులు ప్రజలను వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మల్టీజోన్%-%1 ఐజీ ఏవీ రంగనాథ్ హెచ్చరించారు. కొంత మంది వడ్డీ వ్యాపారులు అధిక వడ్డీలకు రుణాలు ఇచ్చి వేధింపులకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. డబ్బు చెల్లించని వారి నుంచి బలవంతంగా ఇల్లు, పొలాల పత్రాలను తీసుకుంటున్నట్లుగా ఫిర్యాదులు అందడంతో ఆదివారం రంగనాథ్ స్పందించారు. మల్టీజోన్ 1 జిల్లాలు, పోలీస్ కమిషనరేట్ల పరిధిలో వడ్డీ వ్యాపారం, ఫైనాన్స్ వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యక్తులు, సంస్థల ప్రాంగణాల్లో జిల్లాల ఎస్పీలు సోదాలు చేపట్టారు. ఈ మేరకు ఐజీ ఆఫీసు ప్రెస్ నోట్ వెలువరించింది. దాడుల్లో వడ్డీ వ్యాపారుల ఇండ్లు, సంస్థల నుంచి పెద్ద మొత్తంలో నగదు బంగారం, విలువైన డాక్యుమెంట్లు,చెక్కులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాటిని కోర్టుల్లో అందజేయడంతో పాటు డబ్బును ఇన్ కంట్యాక్స్ అధికారులకు అప్పగిస్తామని పేర్కొన్నారు. బాధితులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతోనే 3 రోజులుగా దాడులు చేపట్టామని వెల్లడించారు.

## నడిగడ్డ జలదీక్ష ను ప్రారంభించిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి



**తరంగాలు-గద్వాల్** ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని చౌరస్తా లో గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నడిగడ్డ జలదీక్ష కార్యక్రమం ప్రారంభమైది. జల దీక్ష కు మద్దతుగా 31వ, వార్డు నుండి వార్డు కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్ నెమలి కంటి శ్రీమతి జయమ్మ నర్సింలు, నెమలి కంటి సంఘాల నరసింహులు, నెమలి కంటి రామాంజనేయులు మరియు నెమలి కంటి వెంకట్రాములు తదితరులు ఉన్నారు.

## బిజేపీలోకి జోర్దార్ గా చేరికలు



**తరంగాలు-షాదనగర్** పాలమూరు బీజేపీలోకి చేరికల తుఫాను మొదలైంది మోదో వేవ్ కు అరుణ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ.. కాంగ్రెస్ , బీఆర్ఎస్ లకు చెందిన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బీజేపీలో చేరుతున్నారు. తాజాగా సోమవారం షాద్ నగర్ నియోజకవర్గం చౌదరిగూడ (మం) జిల్లేడులో చౌదరిగూడ, కొందుర్గ్ మండలాలకు చెందిన ముఖ్యనాయకులు దిలీప్ రెడ్డి, మాజీ సర్పంచ్ బలవంత్ రెడ్డి, మాజీ మచ్చ సుధాకర్ తో పాటు మరో 100 మంది అనుచరులు, కొందుర్గ్, పర్వతాపూర్, లచ్చంపేట, పెద్ద ఎల్కిచర్ల గ్రామాలాకు చెందిన అయా పార్టీల ముఖ్యనాయకులు బిజేపీలో చేరారు. వీరందరికి అరుణ పార్టీ కండువా కప్పి బీజేపీలో చేరారు. షాద్ నగర్‌లో బీజేపీని బలపరిచేందుకు చేరిన మీ అందరు మోదీ కుటుంబ సభ్యులుగా గా పని చేసి అరుణమ్మను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

## 30 క్వింటాల రేషన్ బియ్యం పట్టివేత



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ పరిధిలోని లావుడి తండా గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన 30క్వింటాల రేషన్ బియ్యాన్ని మిర్యాలగూడ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే లావుడి తండా గ్రామంలో ప్రజాపంపిణీ బియ్యం అక్రమంగా కలిగి ఉన్నాయనే విశ్వసనీయ సమాచారం మేరకు రూరల్ ఐఎస్ఐ నరేష్ సివిల్ సప్లై ఆర్ ఐ సత్యనారాయణ సింగ్ తో సంయుక్తంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో 30 కింటల్లో బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లావుడి మీరా భర్త గోవిందు అను ఆమె ఇంటిలో ఒక గదిని అద్దెకు తీసుకొన్న లావుడి శంకర్ తండ్రి కాయల అను వ్యక్తి అక్రమంగా సుమారు 60 తెల్లని బస్తాలలో (30) కింటాల పి.డి.యస్. బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు విక్రయం చేసేందుకు నిల్వ చేశాడు. అయితే ఆర్ఐ పంచనామ నిర్వహించి అతనిపై చట్టరీత్య చర్య తీసుకోవాలని ఫిర్యాదు చేయగా శంకర్ పైన కేసు నమోదు పరచన్నైనట్లు రూరల్ ఐస్ ఐ నరేష్ తెలిపారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్‌లో దోబూచులాట

## -వెంకట్రామిరెడ్డిని ఎందుకు అరెస్ట్ చేయరు
## -మెదక్ ఎంపి అభ్యర్థి రఘునందన్ రావు



**తరంగాలు-మెదక్,**
ఫోన్ ట్యాపింగ్ కేసుపై బీజేపీ మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ కేసులో నిందితుడు రాధా కిషన్ రావు ఇచ్చిన ఆధారాల ప్రకారం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డిపై కేసు నమోదుచేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం వెంకట్రామిరెడ్డి రెడ్డి డబ్బులు పంపినట్టు పోలీసుల విచారణలో రాధాకిషన్ రావు చెప్పారని అన్నారు. అయినా వెంకట్రామిరెడ్డిపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు కేసు నమోదు చేయడం లేదని ప్రశ్నించారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బంధువు కాబట్టి వెంకట్రామిరెడ్డిపై కేసు నమోదు చేయడం లేదా? అని ప్రశ్నించారు. అలాగే రూ.14 కోట్ల బెదిరింపులకు పాల్పడి వసూలు చేసుకున్న ఎమ్మెల్సీ కవితపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు కేసు నమోదు చేయడం లేదని ప్రశ్నించారు. శరత్ చంద్రారెడ్డిని బెదిరించి డబ్బులు వసూలు చేసిన ఎమ్మెల్సీ కవితపై పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ రెండు ఒకటేనని ఆరోపించిన ఆయన.. భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు గెలవకుండా అడ్డుకోవాలని ఆ రెండు పార్టీలు కలిసి పనిచేస్తున్నాయని మండిపడ్డారు.

# ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ..

## -ప్రేమే మార్గం సేవే లక్ష్యం స్ఫూర్తిని చాటుతున్న వాసవి క్లబ్ ...
## - ఘనంగా తెల్ల జవహర్ బాబు రేణుక పెళ్లి రోజు వేడుకలు..




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి:**
మిర్యాలగూడ ఐఈసి ఆఫీసర్ తెల్ల జవహర్ బాబు రేణుక దంపతుల పెండ్లి రోజు వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా బస్టాండ్ ఆవరణలోని ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఐపిసి మిర్యాల శత్రయ్య ,సెక్రెటరీ గుండా మల్లయ్య, కొషాది కారి గౌను గుంట్లజనార్ధన్ , వైస్ ప్రెసిడెంట్ గుండా వెంకటేష్ చీ దళ్ళ నరేందర్,ఆర్టీసీ డియం పాల్ , యస్ యమ్ బిక్షపమ్మ, పిసి,జానకి రామి రెడ్డి, పిసి జయలక్ష్మి , ఆర్టీసీ స్టాఫ్, వాసవీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# దోపిడీ దొంగల రాజ్యంగా జగన్ పాలన

## -ఇసుక తదిర మాఫియాల రాజ్యం
## -విమర్శలకు పదను పెట్టిన షర్మిల



**తరంగాలు-చిత్తూరు,**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల విమర్శలు కొనసాగుతూనే ఉన్నాయి. జగన్ పాలనలో రాష్ట్రం దోపిడీ రాజ్యంగా మారిందని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్ హయాంలో దొంగల రాజ్యం, రౌడీల రాజ్యం, హత్య రాజకీయాల రాజ్యంగా మారిందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఎక్కడ చూసిన మద్యం మాఫియా పెట్రేగిపోతుందని విరుచుకు పడ్డారు. మైనింగ్ మాఫియా, ఇసుక మాఫియాకు అడ్డు అదుపు లేదని మండిపడ్డారు. పలమనేరులో జరిగిన బహిరంగ సభలో షర్మిల మాట్లాడారు. పలమనేరు ఎమ్మెల్యేపై షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎమ్మెల్యే మాఫీయా అంట కదా అని స్థానికులను అడిగారు. నియోజక వర్గంలో కనిపించర కదా..? ఓటేసి గెలిపిస్తే నెత్తి మీద టోపీ పెట్టాడన్నారు. ఇసుక, మట్టి మాఫియాకి అడ్డూ అదుపు లేదు. నదిలో ఇసుక లేకుండా మాయం చేశాడట కదా..? మళ్ళీ ఓటేస్తే పలమనేరు ప్రజలను అమ్మేస్తాడు. కౌటిల్య నదిలో ఇసుక దోచేశారు. కౌటిల్య ప్రాజెక్ట్ వైఎస్ఆర్ కట్టించారు. ప్రాజెకులో ఇసుక తవ్వేసరికి నీటి కొరత ఏర్పడింది. తాగడానికి గుక్కెడు నీళ్ళు లేని పరిస్థితి. పలమనేరుకి ఎమ్మెల్యే తాగునీటి కష్టాలు తీసుకొచ్చాడు. సాగునీరు లేదు.. తాగునీరు లేదు. ఇలాంటి నేతలను నమ్ముకుంటే ఇసుకను కూడా అమ్మేశాడు. మళ్ళీ గెలిస్తే భూములను అమ్మేస్తాడు అని' షర్మిల మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలో వస్తే రూ.2 లక్షలు రైతు ట రుణాలు మాఫీ చేస్తాం. మహిళలకు ఏడాదికి లక్ష రూపాయల సహాయం అందజేస్తాం. పేద కుటుంబానికి 5 లక్షలతో పక్కా ఇల్లు నిర్మిస్తాం. రాష్ట్రానికి 10 ఏళ్ల ప్రత్యేక హోదా కాంగ్రెస్ పార్టీ ఇస్తుంది. 2.25 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. మొదటి సంతకం ఉద్యోగాల భర్తీ మీద ఉంటుంది అని' షర్మిల ప్రజలకు హామీనిచ్చారు.

# ప్రథమ చికిత్స వైద్యము చేయు వ్యక్తులు ఈ క్రింది సూచనలు తప్పక పాటించాలి

## -జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతి బాయి



**తరంగాలు /మహబూబాబాద్**
మహబూబాబాద్ జిల్లాలోని పట్టణ మరియు గ్రామాలలో ప్రథమ చికిత్స వైద్యము చేయు వ్యక్తులు (ఆర్. ఎం.పి ) వారి స్థాయికి మించి వైద్యము చేయుచున్నట్లుగా అనేక ఆరోపణలు చేయబడుతున్నాయని వారు అందజేయు వైద్యము వలన అనేక మంది రోగులు వివిధ రకములగా అనారోగ్యం పాలగుట కొన్ని చోట్ల రోగులు మృతిచెందినట్లుగా ఆరోపణలు చేయబడుతున్నాయని కనుక ప్రథమ చికిత్స వైద్యము చేయు వ్యక్తులు ఈ క్రింది సూచనలు తప్పక పాటించవలేనని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతి బాయి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రథమ చికిత్స వైద్యముచేయు వ్యక్తులు తమ పేరు ముందు "డాక్టర్" అని వ్రాసుకొనకూడదని,చికిత్స కేంద్రం ముందు సూచిక బోర్డ్ లపై "ఫస్ట్ ఏయిడ్ సెంటర్" లేదా "ప్రథమ చికిత్స కేంద్రము" అనిమాత్రమే ప్రధర్శించవలెనని, క్లినిక్, ఆసుపత్రి, నర్సింగ్ హెూం, మెడికల్ సెంటర్ లేదా మరే ఇతరమైన పేర్లతో సూచిక బోర్డ్ లను ప్రధర్శించరాదని స్వయముగా రోగనిర్ధారణ చేసి మందులు ఇచ్చుట లేదా ఇంజెక్షన్లు చేయుట గాని చేయరాదని, స్వయముగా రోగులకు ఎటువంటి వైద్య మందుల చిట్టీని (ప్రిస్క్రిప్షన్ స్లీప్) వాడకూడదని, ప్రథమ చికిత్స చేయువారు వారు రోగులకు స్వంత సెలైన్ బాటిల్స్ఎక్కి చుట గాని బెడ్స్ నిర్వహణ గాని చేయరాదని, రోగులకు ఇన్ పెషంట్ వైద్యం, ల్యాబ్ ల నిర్వహణ (రక్త, మూత్ర పరీక్ష కేంద్రం) చేయరాదని,రోగులకు అధిక మోతాదు మందులు వాడడం, రక్త పరీక్షలు చేయడం, లింగనిర్ధారణ పరీక్షలుచేయడం, అబార్షన్లు చేయుట ,కాన్పులు నిర్వహించడం వంటివి చేయరాదని, రోగులను ప్రలోభ పరచి అనవసరమైన వైద్యం కొరకు ఉన్నత కేంద్రములకు సిఫార్స్ చేయుటగాని, బలవంతంగా పంపించుటగాని చేయరాదని, తమతమ గ్రామాలలోని గర్భిణి స్త్రీలను సాదారణ ప్రసవాలకు ప్రోత్సహించాలని, సిజేరియన్ ప్రసవాలను ప్రోత్సహించకూడదని అందువలన ప్రథమ చికిత్స వైద్యము చేయు వ్యక్తులు పై సూచనలను పాటిస్తూ, ఏ విదమైన సూచనల ఉల్లంఘన చేయరాదని, ఎవరైనా ప్రథమ చికిత్స వైద్యము చేయు వ్యక్తులు పై సూచనలను ఉల్లంగించిన ఎడల తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ (రిజిస్ట్రేషన్ రెగ్యులేషన్) యాక్ట్ 2010(రూల్స్ 2011) ప్రకారం కఠినమైన చర్యలు తీసుకొనబడునని ఈ సందర్భంగా తెలిపారు.

# గతం కన్నా మిన్నగా ధాన్యం కొనుగోళ్లు

## -ఏ ఒక్క రైతూ నష్టపోకుండా చర్యలు
## -మద్దతు ధరలకు మాత్రమే అమ్ముకోవాలి
## -బిఆర్ఎస్, బిజెపి ఆరోపణలపై ఉత్తమ్ మండిపాటు




**తరంగాలు -హైదరాబాద్,**
తెలంగాణలో ధాన్యం కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరితో ౖతులు నష్టపోతున్నట్లు ప్రతిపక్షాలు చేస్తోన్న ఆరోపణల్లో ఏ మాత్రం నిజం లేదని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను గత ప్రభుత్వం కంటే ఎక్కువ ఏర్పాటు చేశామని తెలిపారు. ధాన్యం కొనుగోలు, రేషన్ సరఫరాల్లో ప్రభుత్వం సమర్థవంతంగా ముందుకువెళ్తోందని చెప్పారు. తెలంగాణ ఏర్పాటు నుంచి ఇప్పటివరకు ఈ ఏడాది తప్ప.. గతంలో ఎప్పుడూ సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరగలేదన్నారు. రైతులు ధాన్యం మద్దతు ధరలకే అమ్ముకోవాలన్నారు. మేం ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం. ఇది మా గ్యారంటీ. గత ఏడాది 7,031 కొనుగోలు కేంద్రాలు ఉంటే.. ఇప్పుడు 7,149 ఏర్పాటుచేస్తున్నాం. ఇప్పటికే 6,919 కేంద్రాలు ప్రారంభించాం. కొన్నిచోట్ల ట్రేడర్లు కనీస మద్దతు ధర కన్నా ఎక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులకు వెంటనే రవాణా చేసేలా ఆదేశాలిచ్చాం. రైతులకు ధాన్యం డబ్బులు సకాలంలో బ్యాంకుల ద్వారా చెల్లించేందుకు చర్యలు తీసుకున్నాం. తెలంగాణ రైతులు ఒక్క గింజ ధాన్యం కూడా కనీస మద్దతు ధరకు తక్కువకు అమ్ముకోవద్దు. వ్యవసాయ ఉత్పత్తులలో లాభనష్టాలను చూడకుండా రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం చూస్తోంది. గత ప్రభుత్వం పౌర సరఫరాల శాఖను అస్తవ్యస్తం చేసింది. ప్రతీ జిల్లాలో రేషన్ బియ్యం రీసైకిలింగ్ మాఫియా తయారైందని ఉత్తమ్ అన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి 272 కంటే ఎక్కువ స్థానాల్లో గెలుస్తుందని, జూన్ 9వ తేదీన ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీ ప్రమాణస్వీకారం చేస్తారని ధీమా వ్యక్తం చేశారు.తప్పకుండా అన్ని గ్యారంటీలకు కట్టుబడి ఉన్నామని.. అమలు చేస్తామని హామీ ఇచ్చారు. 100 హామీలు ఇచ్చి పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. తాము ఐదు హామీలను ఇచ్చి 70 రోజుల్లో అమలు చేశామని తెలిపారు. సోమవారం నాడు గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ధాన్యం కొనుగోలు, రేషన్ సరఫరాల్లో పూర్తిగా సమర్థవంతంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకెళ్తుందని తెలిపారు. రైతులకు ధాన్యం విషయంలో ప్రభుత్వం అన్యాయం చేస్తుందటూ బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు చేస్తున్న ఆరోపణలేనని అన్నారు. తెలంగాణ ఏర్పాటు నుంచి ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలు ఎప్పుడు సమర్థవంతంగా జరగలేదని చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ధాన్యాన్ని సమర్థవంతంగా కొంటున్నామని.. ప్రతిపక్షాల విమర్శలను పట్టించుకోవద్దని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను 2022-23 ఏప్రిల్ 9వ తేదీన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఏడాది మార్చి 23వ తేదీనే ఈ కేంద్రాలను ప్రారంభించినట్లు వివరించారు. గత ఏడాది 7031 ఉంటే ఇప్పుడు 7149 పెంచామని తెలిపారు. ఇప్పటికే 6919 కేంద్రాలు ప్రారంభించామన్నారు. ఈ సమయానికి గత ఏడాది 335 ధాన్యం కేంద్రాలు మాత్రమే ప్రారంభించారని చెప్పారు. ధాన్యం కొనుగోళ్లలో ప్రతి రైతుకి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వానికి ధాన్యం వేలంలో అదనపు ఆదాయం వస్తుందన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల్లో లాభనష్టాలను చూడకుండా రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం చూస్తుందన్నారు. గత ప్రభుత్వం ఎక్కువ నిల్వ ఉన్న యాసంగి ధాన్యాన్ని కొనుగోలు చేసిందన్నారు. పౌర సరఫరాల శాఖను గత ప్రభుత్వం అస్తవ్యస్తంగా నడిపించిందని మండిపడ్డారు. ప్రతి జిల్లాలో రేషన్ బియ్యం రిసైక్లింగ్ మాఫియాగా తయారైందని మంత్రి ఉత్తమ్

# బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

## -వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య ...



**తరంగాలు ప్రతినిధి/జనగామ**
స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం జఫర్గాడ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి , నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిర , వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా జఫర్గడ్ మండలంలోని వివిధ గ్రామాల నుండి సుమారు 500మంది బిఆర్ఎస్, బీజేపీ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ లో చేరిన వారికీ ఎమ్మెల్యే కడియం శ్రీహరి , నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిర కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజల ఇంటి బిడ్డగా మీ ముందుకు వస్తున్నాను అత్యంత మెజారిటీతో గెలిపించాలని కోరారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం నుండి 2లక్షల మెజారిటీ ఇవ్వాలని అవిధంగా ప్రతీ కార్యకర్త కృషి చేయాలనీ అన్నారు. గత 10ఏళ్లుగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో ఎక్కడా రాజీ లేకుండా పని చేసే కడియం శ్రీహరి నాయకత్వంలో, నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిర సహకారంతో అభివృద్ధిలో అగ్ర భాగంలో నిలుపుకుందామని అన్నారు. రానున్న ఎన్నికలలో రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి చేసుకోవాలని అన్నారు. అందుకు ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికునిగా పని చేసి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలనీ కోరారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఎక్కడ చుసిన ఒక్క కాంగ్రెస్ పార్టీనే కనిపించాలి...వినిపించాలని అన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టి మరోసారి బీజేపీ మరోసారి అధికారంలోకి రావాలని చూస్తోందని అన్నారు. నరేంద్ర మోడీ స్థానంలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసుకోవాలని పిలుపునిచ్చారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో అందరం కలిసి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేద్దామని కోరారు. ఏమైనా అభిప్రాయ బేధాలు ఉంటే పక్కన పెట్టి అందరం కలిసి ముందుకు వెళ్దాం. ఇందిరతో కలిసి నియోజకవర్గాన్ని అభివృద్ధి, సంక్షేమంలో ముందు వరుసలో నిలుపుదాం. త్వరలోనే ఇందిరమ్మ కమిటీలు వేసుకుందామని అన్నారు. రానున్న ఎన్నికలలో ఏ గ్రామంలో ఎక్కువ మెజారిటీ ఇస్తారో వారికే మొదటి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. చిన్న చిన్న విభేదాలు ఉంటే పక్కన పెట్టి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గెలుపు కృషి చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో మండల మండల పార్టీ అధ్యక్షులు నూకల ఐలయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాలు ఎల్లయ్య , ఎంపీపీ రడపక సుదర్శన్, జెడ్పిటిసి ,ఫాక్స్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, బేబీ కట్ట మనోజ్ రెడ్డి, శ్రీనివాస్, అన్నబోయిన బిక్షపతి ,బ్రహ్మారెడ్డి, రాజేష్ నాయక్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఇల్లందుల బాబు ,యూత్ ప్రధాన కార్యదర్శి రాజేందర్ మైనార్టీ మండల అధ్యక్షులు, మైనారిటీ అధ్యక్షులు, ముక్తర్ ఆలీ, యూత్ అధ్యక్షులు డానియల్ మాజీ సర్పంచులు ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌పై దాడి పోలీసుల వైఫల్యం

**-భద్రతా లోపాలే ఇందుకు కారణం**
**-పోలీస్ అధికారుల నిర్లక్ష్యంపై విచారణ చేయాలి**
**-జనసేనాని పవన్ కళ్యాణ్ డిమాండ్**



**తరంగాలు**-అమరావతి,

సిఎం జగన్‌పై రాయి దాడి జరగడానికి అధికారుల భద్రతా లోపమే కారణమని.. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. ఆ ఘటనకు బాధ్యత వహించాల్సిన అధికారులతోనే విచారణ చేయించడం సరికాదని పవన్ అన్నారు. ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై జరిగిన రాయి దాడి ఘటనపై జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ స్పందించారు. ఈ ఘటనపైన విచారణను పోలీసులతోనే చేయించడాన్ని పవన్ కల్యాణ్ తప్పుబట్టారు. గతంలో జగన్ ఏ ప్రభుత్వ కార్యక్రమానికి వెళ్లినా పరదాలు కట్టి వెళ్లేవారని.. చెట్లు కూడా కొట్టేసేవారని అన్నారు. అంతటి థ్రెట్ ఉన్న జగన్.. ఏ ఉద్దేశంతో విజయవాడ సిటీలో కరెంటు లేనప్పుడు చీకట్లో యాత్ర చేశారని ప్రశ్నించారు. అక్కడ పరదాలు కట్టడం, చెట్లూ ఎందుకు కొట్టలేదని ప్రశ్నించారు. ఈ దాడి విషయంలో డీజీపీ, ఇంటెలిజెన్స్ చీఫ్, విజయవాడ పోలీస్ కమిషనర్, ముఖ్యమంత్రి సెక్యూరిటీ అధికారుల పాత్ర గురించి ముందు విచారణ చేయించాలని పవన్ కల్యాణ్ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మీద గులక రాయితో దాడి విషయంలో బాధ్యత వహించాల్సిన అధికారులతోనే విచారణ చేయిస్తే ఎలా? వివిఐపి కేటగిరీలో ఉన్నారనే కదా సదరు పాలకుడు ఏ ప్రభుత్వ కార్యక్రమానికి వెళ్ళినా పరదాలు కట్టి... చెట్లు కొట్టేసేవారు. అన్నీ పట్టపగలే నిర్వహించారు కదా. మరి ఏ ఉద్దేశంతో విజయవాడ నగరంలో విద్యుత్ కూడా నిలిపివేసి చీకట్లో యాత్ర చేయించారు? పరదాలూ కట్టలేదు... చెట్లూ కొట్టలేదన్నారు. ఈ దాడి విషయంలో రాష్ట్ర పోలీసు యంత్రాంగానికి బాస్ అయిన డీజీపీ, ఇంటెలిజెన్స్ చీఫ్, విజయవాడ పోలీస్ కమిషనర్, ముఖ్యమంత్రి సెక్యూరిటీ అధికారుల పాత్ర గురించీ విచారణ చేయించాలి. వాళ్ళు తీసుకున్న భద్రత చర్యల్లో లోపాలు ఏమిటి? ఇంటెలిజెన్స్ వైఫల్యం ఏమిటనేది తేలాలి. ముందుగా సదరు అధికారులను బదిలీ చేసి, సచ్ఛీలత కలిగిన అధికారులకు విచారణ బాధ్యత అప్పగిస్తేనే గులక రాయి విసిరిన చేయి... ఆ చేయి వెనక ఉన్నదెవరో బయటపడుతుంది. సూత్రధారులు, పాత్రధారులెవరో తేలుతుంది. ఆంధ్రప్రదేశ్ లో గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు పర్యటించి ఎన్నికల సభలో పాల్గొన్నప్పుడే సెక్యూరిటీపరమైన లోపాలు వెల్లడయ్యాయి అనే విషయాన్ని కూడా ఈ సందర్భంలో గుర్తు చేస్తున్నాను. ఇలాంటి అధికారులు ఉంటే- గౌరవ ప్రధానమంత్రి గారు మరోసారి పర్యటించినప్పుడూ ఇంతే నిర్లక్ష్యం ప్రదర్శిస్తారు. వీళ్లతో ఎన్నికలు ఎలా పారదర్శకంగా నిర్వహించగలరు? ఈ విషయంపై కేంద్ర ఎన్నికల సంఘం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి దృష్టిపెట్టాలని పవన్ కల్యాణ్ డిమాండ్ చేశారు

# పసుపు ధరలు పెరుగడంతో రైతుల ఆనందం



**తరంగాలు**-నిజామాబాద్,

పసుపు రైతులకు మంచి రోజులు వచ్చాయి. నిజామాబాద్ మార్కెట్‌లో రికార్డు స్థాయిలో పసుపు ధర పలికింది. క్వింటాల్ పసుపు ధర రూ.20 వేలు దాటింది. గురువారం రైతు మల్లయ్య క్వింటాల్ పసుపును రూ.20,150కు అమ్మాడు. దాదాపు 13 ఏళ్ళ తర్వాత పసుపు ధర రూ.16వేల దాటింది. 2011లో ఆల్ టైం రికార్డు ధర రూ.16,166 కాగా.. ఈరోజు ఆ దాన్ని బ్రేక్ చేస్తూ క్వింటాల్ పసుపు రూ.20వేలు పలికింది. కాగా.. ఈసీజన్‌లో పసుపు ధర రూ.20వేలు దాటుతోందంటూ గత కొన్నాళ్లుగా బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ చెబుతున్న మాట ఈరోజు నిజమైంది. పసుపు ధర భారీగా పలకడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అగ్నిమాపక వారోత్సవాలు

**-కరపత్రికను ఆవిష్కరించిన సైబరాబాద్ సీపీ**



**తరంగాలు**-హైదరాబాద్,

అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రతిఒక్కరూ తగు జాగ్రత్తలు పాటించాలని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి అన్నారు. జాతీయ అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా అగ్నిమాపక సేవల శాఖ అధికారులు సోమవారం సైబరాబాద్ సీపీ ఆఫీసులో అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలను, గోడప్రతులను సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, ఐపీఎస్., ఆవిష్కరించారు. ఈ సందార్భంగా సీపీ మాట్లాడుతూ.. అగ్ని భద్రతను నిర్ధారించండి దేశాభివృద్ధికి సహకరించండి' అనే థీమ్ తో ఈ ఏడాది అగ్నిమాపక వారోత్సవాలు జరుపుతున్నారన్నారు. ప్రమాదాలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అగ్ని ప్రమాదాలు జరిగిన వెంటనే అగ్నిమాపక శాఖ 101 నంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం రంగారెడ్డి డిస్టిక్ట్ ఫైర్ ఆఫీసర్ ఎస్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎక్కువగా వేసవిలో కిచెన్, గోడౌన్ లలో ్గ÷ర్ సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి తప్పనిసరిగ్గా ్గ÷ర్ పట్ల అందరికీ అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యుత్ షార్ట్ సరక్యూట్, వంట గ్యాస్, ఎక్కువ వేడికి గురయ్యే వస్తువుల కారణంగా అగ్నిప్రమాదాలు జరుగుతాయన్నారు. హాస్పిటల్, స్కూల్స్, ఆఫీస్?లలో, మాల్స్, గోదాములు, కర్మాగారాలు తదితర చోట్లలో అగ్నిమాపక అవగాహన కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి డిస్టిక్ట్ ఫైర్ ఆఫీసర్ ఎస్ శ్రీధర్ రెడ్డి, మాదాపూర్ అసిస్టెంట్ డిస్టిక్ట్ ఫైర్ ఆఫీసర్ కె విజయ్ కుమార్, మాదాపూర్ స్టేషన్ ్గ÷ర్ ఆఫీసర్ టి జగన్మోహన్, మాదాపూర్ స్టేషన్ ్గ÷ర్ ఆఫీసర్ ఎంఏ ఫజల్ ,సిబ్బంది ఉన్నారు.

# జిల్లాలో తాగునీటికి ఇబ్బందులు లేవు

**-పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా**



**తరంగాలు**-వనపరి

వనపర్తి, గద్వాల జిల్లాల్లోని అన్ని జలాశయాల్లో జులై, ఆగష్టు వరకు సరిపడ తాగు నీరు ఉన్నందున ప్రతి గ్రామము, ప్రతి మున్సిపాలిటీకి నల్లా ద్వారా తాగునీటిని అందించడం జరుగుతుందని తాగునీటికి ఇబ్బందులు లేవని పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా అన్నారు. సోమవారం జిల్లాలోని జలాశయాల్లో ఉన్న నీటి నిల్వలు, తాగునీటి సరఫరా పై తెలుసుకునేందుకు వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాలను సందర్శించారు. వనపర్తి జిల్లాలోని రామన్ పాడు, గోపాల్ దిన్నె రిజర్వాయర్లలో ఇన్ టేక్ వెల్ లను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, మిషన్ భగీరథ ఈ.ఎన్.సి. కృపాకర్ రెడ్డి లతో కలిసి పరిశీలించారు. రిజర్వాయర్లలో నీటి మట్టం, ఎన్ని రోజులకు సరిపడా నీటి నిల్వలు ఉన్నాయి, అన్ని ఇంటెక్ వెల్ వద్ద మోటార్లు నడుస్తున్నాయా అనే వివరాలను మిషన్ భగీరథ అధికారులను అడిగి తెలుసుకున్నారు. గోపాల్ దిన్నె రిజర్వాయర్ వద్ద ముఖ్య కార్యదర్శి మీడియా తో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వేసవి లో తాగు నీటి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని ఇందులో భాగంగా అన్ని జిల్లాల కలెక్టర్లు తాగు నీటిపై క్షేత్రస్థాయిలో పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఎక్కడ తాగు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. అత్యవసరం అయితే ప్రత్యామ్నాయ మార్గాలు బోరు మోటార్ల ద్వారా తాగు నీరు సరఫరా చేయించే విధంగా ఇప్పటికే అన్ని ముందస్తు చర్యలు పూర్తి చేసినట్లు తెలిపారు.వనపర్తి, గద్వాల జిల్లాల్లోని అన్ని జలాశయాల్లో జులై, ఆగష్టు వరకు సరిపడ పుష్కలమైన తాగునీరు ఉన్నాయని మిషన్ భగీరథ అధికారులు వాటిని క్రమం తప్పకుండా పంపింగ్ చేసి ప్రజలకు అవసరమైన తాగు నీటిని సరఫరా చేయడం పై దృష్టి సారించాలని ఆదేశించారు. ఎక్కడా అంతరాయలు లేకుండా వనపర్తి జిల్లాలోని 392 హాబిటేషన్లు, 5 మున్సిపాలిటీలకు నీటి సరఫరా అందించాలని, ఎక్కడైనా సమస్య వస్తే వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. తాగు నీటి సరఫరాలో ఏ ఒక్క హాబిటేషన్ ఎల్లో, ఆరంజ్ లేదా రెడ్ కేటగిరి లో ఉండడానికి వీల్లేదని, అన్నీ ప్రజలు ఆందోళనకు గురి అయి అపోహలు పడకుండా వెంటనే ప్రత్యామ్నాయ మార్గం ద్వారా నీటి సరఫరా చేయాలని ప్రజలకు నీటి సమస్య ఉండదు అనే భరోసా ఇవ్వాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ నీటి సరఫరాలో ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కారం దిశగా ఆలోచించి పరిష్కరించాలని, అధికారుల స్థాయిలో కాని పక్షంలో కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని ప్రత్యేక అధికారులను సూచించారు. విధులలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. మిషన్ భగీరథ ఈ.ఎన్ .సీ కృపాకర్ రెడ్డి, సీ. ఈ . చెన్నారెడ్డి, మిషన్ భగీరథ ఎస్.ఈ జగన్ మోహన్, ఈ. ఈ మేఘా రెడ్డి, జడ్పీ సీఈవో యాదయ్య, ఇంచార్జ్ డీ ఆర్ డీ వో నాగేంద్ర,మిషన్ భగీరథ ఏఈ లు, ఇతర అధికారులు ముఖ్య కార్యదర్శి వెంట పాల్గొన్నారు.

# క్రికెట్ బెట్టింగ్ స్థావరాలపై పోలీసుల దాడి

**-ఇద్దరి అరెస్ట్..2కోట్లకు పైగా నగదు స్వాధీనం**



**తరంగాలు**-హైదరాబాద్,

ఆన్ లైన్ బెట్టింగ్ స్థావరాలపై పోలీసులు దాడి చేశారు. సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు . శంషాబాద్, బాలానగర్, మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు సంయుక్తంగా చేసిన ఈ ఆపరేషన్‌లో భారీగా నగదు, అధునాతన పరికరాలు గుర్తించి సీజ్ చేశారు. క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్టు పక్కా సమాచారం రావడంతో రైడ్ చేయగా ఘటనా స్థలంలో 15 మందిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారివద్ద రూ. 2 కోట్ల 41 లక్షల నగదును గుర్తించి సీజ్ చేశారు. బెట్టింగ్ డబ్బులు మొత్తం 57 బ్యాంక్ ఖాతాల్లో డిపాజిట్ అవుతున్నట్టుగా గుర్తించారు. అకౌంట్లలో రూ. 2 కోట్లు ఉన్నట్లు గుర్తించి డబ్బు విత్ డ్రా కానివ్వకుండా ఖాతాలను ఫ్రీజ్ చేయించారు. మొత్తం రూ. 3.29 కోట్ల రూపాయల విలువ చేసే సొత్తు స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. ఈ కేసులో ఏ1గా నరసరావుపేటకు చెందిన రామాంజనేయులని చెప్పారు. బెట్టింగ్ నిర్వహణ కోసం అధునాతన పరికరాలు ఉపయోగించినట్టు గుర్తించామని తెలిపారు. ద్వారా నెల రోజుల్లో రూ.1.50 కోట్లు పెట్టుబడి పెట్టారని విచారణలో తెలిసిందని పోలీసులు తెలిపారు. ఈ మొత్తం ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని చెప్పారు. వారి వెనక ఎవరైనా ఉన్నారా అనే కోణంలో దర్యాప్తు చేస్తామని సైబరాబాద్ పోలీసులు తెలిపారు.

# హై లెవల్ వంతెన ప్రారంభించుకోవడం

## చాలా సంతోషమని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అన్నారు.





**తరంగాలు** //భద్రాద్రి ప్రతినిధి //

సోమవారం భద్రాచలం వద్ద 98.45 కోట్లతో గోదావరిపై నిర్మించిన రెండో వంతెనను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2.3 కిమి పొడవు కాగా ఇందులో 1.25 కిమి పొడవు వంతెన, మిగిలినది అప్రోచ్ రహదారి ఉన్నట్లు తెలిపారు. 7.5 మీటర్లు వెడల్పు తో ఈ వంతెన నిర్మాణం జరిగినట్లు తెలిపారు. మొత్తం 37 స్లాబులతో వంతెన పూర్తి అయినట్లు తెలిపారు. శ్రీరామనవమికి భద్రాచలం విచ్చేయు భక్తులుకు అదనపు వంతెన అందుబాటులోకి రావడం చాలా సంతోషంగా ఉందని వంతెన పూర్తి తో రవాణా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించినట్లు తెలిపారు. విజయవాడ నుండి జగదల్పూర్ వరకు ఉన్న రహదారిలో 166వ కిమి వద్ద ఈ వంతెన నిర్మాణం జరిగినట్లు తెలిపారు. 2014 సంవత్సరంలో ఈ వంతెన పనులు ప్రారంభం అయ్యాయని నేడు విజయవంతంగా పనులు ప్రారంభించుకున్నామని అన్నారు. ఈ నెల 17, 18 తేదీల్లో శ్రీరామనవని, మహా పట్టాభిషేకం మహోత్సవాలకు భద్రాచలం విచ్చేయు భక్తులకు ఒకటే వంతెన ఉండటం వల్ల ప్రయాణికులు, భక్తులలకు ట్రాఫిక్ ఇబ్బందులు నుండి విముక్తి లభించిందన్నారు. పెండింగ్ ఉన్న పనులను కూడా సత్వరమే చేపట్టి పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పి రోహిత్ రాజ్, ఐటిడిఎ పిఓ ప్రతిక్ జైన్, జాతీయ రహదారుల శాఖ ఈఈ యుగంధర్, డిఈ శైలజ తదితరులు పాల్గొన్నారు.

# అమర్‌సింగ్ చంకీలకు మంచి స్పందన



ప్రముఖ పంజాబీ గాయకుడు అమర్ సింగ్ చంకీల 27 ఏళ్ల వయసులోనే హత్యకు గురైన సంగతి తెలిసిందే! ఆయన జీవితం ఆధారంగా 'అమర్‌సింగ్ చంకీల'చిత్రాన్ని తెరకెక్కించారు. ఇంతియాజ్ అలీ దర్శకత్వం వహించారు. బాలీవుడ్ నటుడు దిల్జిత్ దొసాంజ్, పరిణీతి చోప్రాప్రధాన పాత్రధారులు. ఏప్రిల్ 12న నెట్‌ఫ్లిక్స్ వేదికగా విడుదలైన ఈ చిత్రం విశేష ఆదరణ పొందుతోంది. ఈ చిత్రంలో ఆమె పోషించిన అమర్‌జోత్ కౌర్ పాత్రకు వస్తున్న స్పందన గురించి పరిణీతి స్పందించారు. అమర్ సింగ్ చంకీల' చిత్రానికి ప్రేక్షకుల నుంచి వస్తోన్న స్పందన చూస్తుంటే సంతోషంగా ఉంది. ఆనందంతో కన్నీళ్లు ఆగడం లేదు. పరిణీతి ఈజ్ బ్యాక్.. అనే మాటలు చాలా గట్టిగా వినిపిస్తున్నాయి. ఇంత స్పందన నేను ఊహించలేదు. అవును.. నేను తిరిగొచ్చేశా. ఎక్కడికీ వెళ్లను. సినీ ప్రేమికులు చూపిస్తున్న ప్రేమాభిమానాలకు మనసు నిండిపోయింది' ప్రియాంక చోప్రా సోదరిగా బాలీవుడ్‌లో అడుగుపెట్టిన నటి పరిణీతి చోప్రా 2011లో విడుదలైన 'లేడీస్ వర్సెస్ రికీ బహ్ల్'లో కీలక పాత్ర పోషించారు. 'శుద్ధ్ దేశీ రొమాన్స్' , 'ఇషక్ జాదే', 'దావత్ ఏ ఇష్క్', 'కిల్ దిల్', 'డిష్యూం', 'గోల్‌మాల్ అగైన్', 'కేసరి', 'సైనా' వంటి చిత్రాల్లో ఆమె కథానాయికగా నటించి అలరించారు. ఆప్ యువ నాయకుడు రాఘవ్ చద్ధాను గతేడాది ఆమె వివాహం చేసుకొన్నారు. పెళ్లి తర్వాత సినిమాలకు స్వస్తి చెబుతారని అంతా భావించారు. కానీ తాజా పోస్ట్‌తో ఆ ఆ ఊహాగానాలకు చెక్ పెట్టారు.






# కల్కి విడుదలలో మరింత ఆలస్యం?

గ్లోబల్ స్టార్ హీరో ప్రభాస్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం కల్కి 2898 ఏడీ నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం సైన్స్ ఫిక్షన్ జోనర్‌లో తెరకెక్కుతోంది. ఈ చిత్రాన్ని ముందుగా ప్రకటించిన ప్రకారం మే 9న విడుదల చేయాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. అయితే తాజాగా ఈ మూవీ మరో తేదీన రాబోతుందంటూ వార్తలు ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. తాజాగా కల్కి 2898 ఏడీ రిలీజ్ డేట్‌పై కొత్త అప్‌డేట్ బయటకు వచ్చింది. చిత్రీకరణ, పోస్ట్ ప్రొడక్షన్ పనుల ఆలస్య కారణంగా ఈ చిత్రాన్ని జులై 12న విడుదల చేయబోతున్నారంటూ వార్త వస్తోంది. మరి ఈ విడుదల తేదీపై మేకర్స్ నుంచి అధికారిక అప్‌డేట్ వస్తే క్లారిటీ వచ్చే అవకాశాలున్నాయి. వైజయంతీ మూవీస్ బ్యానర్‌పై సీ అశ్వనీదత్ నిర్మిస్తున్న కల్కి 2898 ఏడీలో బాలీవుడ్ భామలు దీపికా పదుకొనే, దిశా పటానీ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. లెజెండరీ యాక్టర్లు అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, రాజేంద్రప్రసాద్, పశు పతి ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన కల్కి 2898 ఏడీ టైటిల్, గ్లింప్స్ వీడియో, టీజర్ మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతున్నాయి. మేకర్స్ చాలా రోజుల క్రితం విడుదల చేసిన కల్కి 2898 ఏడీ రైడర్స్ కాస్ట్యూమ్స్ మేకింగ్, అసెంబ్లింగ్ వీడియో సినిమాపై అంచనాలు పెంచేస్తూ.. సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి. నాగ్ అశ్విన్ టీం కొన్ని రోజుల క్రితం ఇటలీలోని సర్దినియా ఐలాండ్‌లో ప్రభాస్, దిశాపటానీపై వచ్చే పాటను చిత్రీకరించారని తెలిసిందే. లొకేషన్‌లో ప్రభాస్, దిశాపటానీ స్టైలిష్ లుక్‌లో ఉన్న స్టిల్ సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తోంది.





# సీతా కళ్యాణ వైభోగమే' 26న విడుదల

సుమన్ తేజ్ , గరీమ చౌహాన్ హీరో హీరోయిన్లుగా డ్రీమ్ గేట్ ప్రొడక్షన్స్ పతాకంపై సతీష్ పరమవేద దర్శకత్వంలో రాచాల యుగంధర్ నిర్మిస్తున్న చిత్రం 'సీతా కళ్యాణ వైభోగమే'. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 26న భారీ ఎత్తున విడుదల చేయనున్నారు. ఈ మేరకు చిత్రయూనిట్ మీడియా ముందుకు వచ్చింది. హీరో హీరోయిన్లు, దర్శక నిర్మాతలు రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ సందర్భంగా మీడియాకు చిత్ర విశేషాలను తెలియజేశారు. ఈ సందర్భంగా హీరో సుమన్ తేజ్ మాట్లాడుతూ.. కొత్త హీరోని నమ్మి సినిమా తీయడం అంత ఈజీ కాదు. మా మీద నమ్మకంతో చిత్రాన్ని తీసిన నిర్మాత రాచాల యుగంధర్‌కి థాంక్స్. గరీమ చౌహాన్ చక్కగా నటించారు. మా దర్శకుడు సతీష్ గారు అన్ని అంశాలను కలగలపి మంచి కమర్షియల్ సినిమాను తీశారు. గగన్ విహారి చాలా వైల్డ్‌గా నటించారు. సంగీతం, కెమెరా వర్క్ అద్భుతంగా ఉంటుంది. మా ఫ్యాషన్ పార్ట్నర్స్ అయిన నీరుస్‌కు థాంక్స్. మా చిత్రాన్ని ఆడియెన్స్ ఆదరించాలని కోరారు. హీరోయిన్ గరీమ చౌహాన్ మాట్లాడుతూ.. తెలుగు ప్రేక్షకులు ఇస్తున్న ప్రేమకు థాంక్స్. నాకు ఇదే మొదటి చిత్రం. ఇక్కడ అందరూ నన్ను ప్రోత్సహిస్తున్నారు. నాకు ఇంత మంచి పాత్రను ఇచ్చిన దర్శక నిర్మాతలకు థాంక్స్. మహిళలకు తగిన ప్రాధాన్యం, గౌరవం ఇవ్వాలని చెప్పే సినిమా ఇది. మా మూవీని చూసి అందరూ ఆదరించండని అన్నారు. నటుడు గగన్ విహారి మాట్లాడుతూ.. ధర్మపురితో హీరోగా నాకు మంచి పేరు వచ్చింది. దర్శకుడు సతీష్ గారు సీతా కళ్యాణ వైభోగమే కథ చెప్పారు.

# 5ఏళ్ల తర్వాత ఓటీటీలో రాధికా ఆప్టే బోల్డ్ సినిమా

థియేటర్స్ లో రిలీజ్ అయిన సినిమాలు నెలరోజులకు ఓటీటీల్లోకి వస్తున్నాయి. కొని నెలరోజులు కూడా కాకముందే ఓటీటీ బాటపడుతున్నాయి.మరికొన్ని సినిమాలైతే ఏకంగా నెలల గ్యాప్ తీసుకొని ఓటీటీల్లోకి వస్తున్నాయి. ఇప్పటికే చాలా సినిమాలో ఓటీటీలో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. తాజాగా మరో ఇంట్రెస్టింగ్ సినిమా ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేసింది. రాధికా ఆప్టే గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. అందాల ఆరబోతకు కేరాఫ్ అడ్రస్ ఈచిన్నది. సినిమా కోసం ఏమైనా చేస్తుంది ఈ బ్యూటీ. హాట్ షోతో ఆడియన్స్ ను కవ్విస్తుంది. అయితే ఈ అమ్మడు నటించిన ఓ సినిమా ఇప్పుడు ఓటీటీలోకి వచ్చింది. దాదాపు 5 ఏళ్ల తర్వాత ఈ సినిమా ఓటీటీలోకి అందుబాటులోకి వచ్చింది. రాధికా ఆప్టే తెలుగు ప్రేక్షకులకు కూడా సుపరిచితురాలే.. నటసింహం నందమూరి బాలకృష్ణ నటించిన లెజెండ్, లయన్ సినిమాల్లో నటించి మెప్పించింది. ఇక ఈ అమ్మడు హాలీవుడ్ లోనూ నటించింది. ది వెడ్డింగ్ గెస్ట్ అనే సినిమాతో హాలీవుడ్ లోకి అడుగు పెట్టింది రాధికా ఆప్టే. మైఖేల్ వింటర్‌బాటమ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో బోల్డ్ సీన్స్ లో రాధికా రెచ్చిపోయి నటించింది. తెలుగు,హిందీ,ఇంగ్లీష్ భాషలలో ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలో అందుబాటులో ఉంది. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్ ఫ్లిక్స్ లో ఈ మూవీ స్ట్రీమింగ్ అవుతుంది. ఈ సినిమాలో రాధికా ఆప్టే, దేవ్ పటేల్ శృంగారంలో పాల్గొనే సన్నివేశం ఉంటుంది. అయితే అప్పట్లో ఈ సినిమా రిలీజ్ కు ముందే ఈ సీన్ లీక్ అయ్యింది. దాంతో పెద్ద దుమారమే రేగింది. ఈ సీన్ లో రాధికా న్యూడ్ గా కనిపించింది. దాంతో ఈ సినిమా వైరల్ అయ్యింది. శృంగార సన్నివేశంలో న్యూడ్ గా నటించడం పై అప్పట్లో రాధికా మాట్లాడుతూ.. నా శరీరాన్ని చూసుకోవడానికి నేను ఎందుకు భయపడాలి. హాలీవుడ్ సినిమాలు చూస్తూ పెరిగా.. చాలా మంది న్యూడ్ గా నటించడం కూడా చూశా ని బోల్డ్ కామెంట్స్ చేసింది రాధికా ఆప్టే.





# అతనితో డేటింగ్ చేసేటప్పుడు నన్ను చాలా అన్నారు..

సౌత్ ఇండస్ట్రీ హీరోయిన్స్‌లో ప్రియమణి ఒకరు. ఈ అమ్మడు తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఎన్నో వైవిధ్యమైన పాత్రల్లో నటిస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు. తెలుగుతో పాటు తమిళ్ లోనూ సినిమాలు చేస్తుంది ఈ అమ్మడు.. ఇటీవలే ఈ చిన్నది బాలీవుడ్ లోనికి అడుగు పెట్టింది .. జవాన్ సినిమాలో కీలక పాత్రలో నటించిన ప్రియమణి. తాజాగా మైదాన్ సినిమాలోనూ నటించింది. ప్రియమణి, అజయ్ దేవగన్ నటించిన 'మైదాన్' సినిమా ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ సొంతం చేసుకుంది. అయితే ప్రియమణి నటనకు ప్రశంసలు లభిస్తున్నాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ప్రియమణి తన వ్యక్తిగత జీవితం గురించి ఓపెన్‌గా మాట్లాడింది. ప్రియమణి ముస్తఫా రాజ్‌ని పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే.. ముస్లిం వ్యక్తిని పెళ్లి చేసుకున్నందుకు ఆమె చాలా మంది ట్రోల్ చేశారు. అయితే ఆ ట్రోల్స్ మీ వ్యక్తిగత జీవితాన్ని ప్రభావితం చేస్తుందా.? అన్న ప్రశకు ప్రియమణి బదులిస్తూ.. 'నిజం చెప్పాలంటే, అవి నన్ను లేదా నా తల్లిదండ్రులను ప్రభావితం చేయలేదు. నా భర్త నా వెనుక నిలబడ్డాడు' అని తెలిపింది.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com